ప్రజాశక్తి

మంగళవారం 12 నవంబర్ 2024

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

మాటల డాబు..!

- విశాఖ ప్రాజెక్టులపై బడ్జెట్‌లో ప్రస్తావనేదీ ?
- ఉక్కుకు మద్దతు కరువాయె..
- పట్టని రైల్వే జోన్, ఫ్లై ఓవర్లు
- మెట్రో నుంచి ప్రభుత్వం వెనక్కి?

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో, అనకాపల్లి ప్రతినిధి

విశాఖ అభివృద్ధి గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పే మాటలు ఉత్త డాబు అని తేలిపోయింది. విశాఖపట్నానికి అవసరమైన కీలక అభివృద్ధి ప్రాజెక్టులకు బడ్జెట్‌లో తగిన కేటాయింపులు జరగకపోవడం అందరినీ విస్మయపరుస్తోంది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ అనుమతులతో జరగాల్సిన పనులపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విశాఖ మెట్రో రైలు, విశాఖ కేంద్రంగా రైల్వేజోన్, నగరంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జిల సంగతిని బడ్జెట్‌లో ఎక్కడా ప్రస్తావించలేదు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు ఎటువంటి మద్దతూ దక్కలేదు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ ప్రధాన ప్రాజెక్టుల సంగతిని పూర్తిగా విస్మరించిందన్న విమర్శలు విశాఖ అంతటా వినిపిస్తున్నాయి.

గత ప్రభుత్వాన్ని తప్పుపట్టి ఏం చేశారు ?

బడ్జెట్‌లో పట్టణాభివృద్ధికి సుమారు రూ.11,490 కోట్లు కేటాయింపులు చేశారు. మౌలిక వసతుల కోసం ఉద్దేశించి వీటిని ఖర్చుచేయాల్సి ఉంది. జివిఎంసికి ఆస్తి పన్ను ద్వారా ఏటా రూ.400 కోట్ల మేర వస్తుంటే రూ.300 కోట్లును ప్రభుత్వం సిఎఫ్ఎంఎస్ పెట్టి ఆస్తిపన్ను సింహభాగాన్ని తీసుకుపోతోంది. ఉద్యోగుల జీతాలు తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఒక్కపైసా విదిలించడం లేదు. వాస్తవానికి 010 వచ్చాక ప్రభుత్వమే జీతాలిచ్చి ఆస్తి పన్ను రూ.400 కోట్లును ఇక్కడే వదిలేయాలి. అలా కాకుండా రూ.300 కోట్లు తీసుకుని ఉద్యోగులకు జీతాలు మాత్రమే ఇస్తోంది. సిఎఫ్ఎంఎస్ వల్ల తీవ్ర నష్టం. ఈ అంశంపై గత ప్రభుత్వంపై విమర్శలు చేసిన కూటమి ప్రభుత్వం తాజా బడ్జెట్‌లో కూడా అదే తీరును ప్రదర్శించింది.

మెట్రో రైల్ ఖేల్ ఖతం..?

వైజాగ్ మెట్రో రైలు ప్రాజెక్టు విషయం దాదాపు తేలిపోయినట్టే. సుమారు రూ.17 వేల కోట్లకు పిపిపిలో చేయాలని భావించిన ప్రభుత్వానికి చుక్కెదురైంది. పిపిపిలో ఎవ్వరూ ముందుకు రాలేదు. ప్రభుత్వం మిగతా 2లో..

బడ్జెట్‌లో సాగునీటికి
కేటాయింపులు ఘోరం

- సుజల స్రవంతికి రూ.63.21 కోట్లు
- తాండవకు రూ.7.50 కోట్లు
- కోనాం, రైవాడకు రూ.20 వేలు ◆ పెద్దేరుకు రూ.10 వేలు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

కూటమి ప్రభుత్వ తొలి బడ్జెట్‌లో అనకాపల్లి జిల్లాకు తీరని అన్యాయం జరిగింది. సోమవారం రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన మొదటి బడ్జెట్‌లో కూటమి ప్రభుత్వ ప్రాధాన్యతలు తేటతెల్లమయ్యాయి. సాగునీటి సౌకర్యం కల్పించి కరువులేని జిల్లాగా తయారుచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన మాటలు ఒట్టివేనని తేలిపోయింది. జిల్లాలో సాగునీటి వనరుల అభివృద్ధికి బడ్జెట్‌లో చేసిన కేటాయింపుల తీరుతెన్నులను పరిశీలిస్తే వ్యవసాయ రంగంపై ప్రభుత్వానికివున్న చిన్నచూపు పోలేదని అర్థమవుతోంది. రూ.17 వేల కోట్ల విలువైన బాబూ జగ్జీవన్‌రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి ఈ బడ్జెట్‌లో రూ.63.21 కోట్లునే ప్రభుత్వం కేటాయించింది. వైసిపి ప్రభుత్వం సుజల స్రవంతికి 2023-24 బడ్జెట్‌లో రూ.141.79 కోట్లు కేటాయించి, ఒక్క పైసా విడుదల చేయలేదు. 2024-25 బడ్జెట్‌లో కూటమి ప్రభుత్వం రూ.63.21 కోట్లు కేటాయించింది. శాసనసభ స్పీకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నర్సీపట్నం నియోజకవర్గ పరిధిలోని తాండవ ప్రాజెక్టుకు తప్ప ఏ ప్రాజెక్టుకూ తగినన్ని నిధులను ప్రభుత్వం కేటాయించలేదు. భారీ తరహా ప్రాజెక్టు తాండవ గేట్ సహా ప్రధాన కాలువలు, డిస్ట్రిబ్యూటర్ల మరమ్మతులు చేపట్టాల్సివుంది. గత ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో కనీస మరమ్మతులు చేయలేదు. కేటాయింపుల ప్రకారం ప్రభుత్వం నిధులు విడుదలచేస్తే తాండవ ప్రాజెక్టు ప్రధాన మరమ్మతులు జరగనున్నాయి.

గత ప్రభుత్వం రెండేళ్లుగా నిధులు కేటాయించని పెద్దేరు ప్రాజెక్టుకు ఈ ప్రభుత్వం పది వేలు కేటాయించింది. రైవాడ, కోనాంకు రూ.20 వేలు చొప్పున కేటాయించింది. కోనాంకు గత ప్రభుత్వం రూ.5.38 లక్షలు కేటాయించగా ఈ మిగతా 2లో..

విశాఖ, అనకాపల్లి జిల్లాలకు తీవ్ర అన్యాయం : సిపిఎం

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విశాఖ, అనకాపల్లి జిల్లాలకు తీవ్ర అన్యాయం జరిగిందని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. విశాఖ ప్రజలు స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ తగదంటూ పెద్ద ఎత్తున పోరాడుతున్నా.. ప్లాంట్‌ను రక్షిస్తామనే కనీస ప్రస్తావన కూడా బడ్జెట్ ప్రసంగంలో లేకపోవడం దారుణమని జగ్గునాయుడు అన్నారు. రాష్ట్రంలోనే అతి పెద్ద భారీ పరిశ్రమగా ఉన్న దీనిని కాపాడుకోకుండా ఎన్ని పారిశ్రామిక విధానాలు ప్రకటించినా, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేస్తామన్నా ప్రజలను మోసగించడం తప్ప మరొకటి కాదని అభిప్రాయపడ్డారు. అనకాపల్లి జిల్లా వాసులను బడ్జెట్ తీవ్ర నిరాశ పరిచినట్టు లోకనాథం తెలిపారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుకు కేటాయింపులు ఏవని ప్రశ్నించారు. పోలవరం ఎడమ కాలువ పనుల పూర్తికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేదని కూటమి ప్రభుత్వ బడ్జెట్‌లో తేటతెల్లమైందని లోకనాథం పేర్కొన్నారు. వ్యవసాయం పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న మిగతా 2లో..

శ్రీ విశ్వ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

వార్త 2లో..

ల్యాండ్ పూలింగ్‌కు భూములిచ్చేది లేదు

వార్త 6లో..

స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని అడ్డుకోవాలి

వార్త 4లో..

విశాఖ జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న అతిథులు శివశంకర్, జగన్

ముగిసిన రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలు

విశాఖ జట్టు విజయ ఢంకా వార్త 4లో..

దువ్వాడ మీదుగా ప్రత్యేక రైళ్లు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ప్రయాణికుల అదనపు రద్దీని నియంత్రించేందుకు మాల్దా టౌన్ - ఎస్ఎంవిటి బెంగళూరు మధ్య అన్‌రిజర్వ్‌డ్ ప్రత్యేక రైళ్లను రైల్వే శాఖ నడపనుంది. ఆ రైళ్లు దువ్వాడ మీదుగా ప్రయాణించనున్నాయి. అందులో భాగంగా 03403 మాల్దా టౌన్ - ఎస్ఎంవిటి బెంగళూరు అన్‌రిజర్వ్‌డ్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు నవంబర్ 11 సోమవారం సాయంత్రం 17:30 గంటలకు మాల్దా టౌన్ నుంచి బయలుదేరి, మూడో రోజు బుధవారం అర్ధరాత్రి 1:00 గంటకు దువ్వాడ చేరుకొని 01:05 గంటలకు బయలుదేరి అదేరోజు రాత్రి 19:00 గంటలకు ఎస్ఎంవిటి బెంగళూరు చేరుకుంటుంది. 03404 ఎస్ఎంవిటి బెంగళూరు - మాల్దా టౌన్ అన్‌రిజర్వ్‌డ్ స్పెషల్ రైలు నవంబర్ 14 గురువారం ఉదయం 7:00 గంటలకు ఎస్ఎంవిటి బెంగళూరు నుండి బయలుదేరి మరుసటిరోజు శుక్రవారం తెల్లవారుజామున 2:28 గంటలకు దువ్వాడ చేరుకుని మరలా 2:30 గంటలకు బయలుదేరి శనివారం ఉదయం 8:00 గంటలకు మాల్దా టౌన్ చేరుకుంటుంది. ఈ ప్రత్యేక రైళ్లు ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం, దువ్వాడ, సామర్లకోట, రాజమండ్రి, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా ప్రయాణిస్తాయి.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్, అధికారులు

క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తో సాధ్యం

జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : సకాలంలో ప్రతి ఒక్కరికీ కేన్సర్ పరీక్షలు నిర్వహించి, స్క్రీనింగ్ టెస్ట్ చేయటం ద్వారా వ్యాధిని నివారించవచ్చని జిల్లా కలెక్టర్ డాక్టర్ హరేంధిర ప్రసాద్ అన్నారు. ఎన్‌సిడి 3.0 సమగ్ర కేన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అందుకు సంబంధించి సోమవారం కలెక్టరేట్ అసెంబ్లీ హాల్‌లో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సిడి 3.0లో భాగంగా సిబ్బంది వెళ్లి అన్నిచోట్లా సర్వే నిర్వహిస్తారన్నారు. ఈ నెల 14 నుంచి ఈ ప్రక్రియ ప్రారంభవుతుందన్నారు. 18 సంవత్సరాలు పైబడిన మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

మాటల డాబు..!

వద్ద మొదటి దశలో దువ్వాడ నుంచి కొమ్మాది వరకూ (3 కారిడార్ల పని) 46.23 కిలోమీటర్లు చేపట్టాలని ప్రతిపాదన ఉన్నా నిధులేక బడ్జెట్లో ప్రస్తావించలేదు. ప్రైవేట్ ఆపరేటర్ మొదటి దశకు వచ్చినట్లయితే రెండో దశను అంటే భోగాపురం ఎయిర్ పోర్టు వచ్చాక కొమ్మాది - భోగాపురం వరకూ ఇంకొలైన్ వేయాలని ప్రభుత్వం భావించింది. కానీ కిలోమీటరుకు రూ.250 కోట్లు ఖర్చు కావడంతో రాష్ట్ర ప్రభుత్వం వెనుకడుగు వేసినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. మొదటి దశ దువ్వాడ - కొమ్మాది మెట్రోను సైతం పిపిపిలో ఆపరేటర్ వస్తేనే చేపట్టనున్నారని తెలుస్తోంది. వాల్తేరు రైల్వే జోన్ విషయంలోనూ ఈ ఏడాది డిసెంబరులోగా శంకుస్థాపన ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవలే చెప్పినా బడ్జెట్ సందర్భంగా ప్రస్తావన చేయకపోవడం కనిపించింది.

బడ్జెట్లో సాగునీటికి కేటాయింపులు ఘోరం

ప్రభుత్వం 20 వేలు కేటాయించింది. గత బడ్జెట్లో కేటాయింపుల్లేని రైవాడ ప్రాజెక్టుకు ఈ ప్రభుత్వం రూ.20 వేలు కేటాయించింది. తాండవకు మినహాయిస్తే మిగిలిన ప్రాజెక్టులకు చేసిన కేటాయింపులు ఈ ఏడాది టీ ఖర్చులకు కూడా సరిపోవు.

విశాఖ, అనకాపల్లి జిల్లాలకు తీవ్ర అన్యాయం : సిపిఎం

చిన్నచూపుకు ఈ బడ్జెట్ ఒక సంకేతమని తెలిపారు. అనకాపల్లి జిల్లాలో మూసివేసిన సుగర్ ఫ్యాక్టరీలను తెరిపించే ప్రస్తావనే బడ్జెట్లో లేదన్నారు. వివిధ పథకాలను వల్లె వేసిన మంత్రి వాటిని బాల బాలికలకు, బాలింతలకు అందిస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లకు పెండింగ్‌లో ఉన్న వేతన పెంపు హామీ గురించి మాత్రం ప్రస్తావించలేదన్నారు. సంక్షేమ పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం గురించి ఘనంగా చెప్పిన ఆర్థిక మంత్రి మహిళలకు ఉచిత బస్ ప్రయాణం త్వరలో ప్రారంభిస్తామని చెప్పారే తప్ప సూపర్ 6లో భాగమైన అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటివి ఎప్పుడు అమలు చేస్తారో చెప్పకపోవడం ఆయా తరగతులకు తీవ్ర నిరాశ కలిగిస్తోందన్నారు. పంటల బీమా స్వచ్ఛంద నమోదు అన్న ఆకర్షణీయ మాటల వెనుక ఇప్పటి వరకూ ఉన్న ఉచిత బీమా ఇకపై రైతు ప్రీమియం చెల్లిస్తేనే అమలవుతుందన్న విషయాన్ని దాచిపెట్టడం అన్నదాతను మభ్యపెట్టడమే అవుతుందని తెలిపారు. మత్స్యకారుల గురించి గొప్పగా చెప్పినా ఇప్పటివరకూ చెల్లించని వేట నిషేధ భృతి గురించి ప్రస్తావించకపోవడం వారిని గందరగోళానికి గురి చేస్తోందన్నారు.

కేన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తో సాధ్యం

వారందరికీ ఎన్‌సిడి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. 30 సంవత్సరాలు పైబడిన పురుషులు, మహిళలు నోటి కేన్సర్ గుర్తింపు కోసం పరీక్షలు చేయించుకోవాలన్నారు. 30 సంవత్సరాలు పైబడిన మహిళలకు, రొమ్ము, గర్భాశయ కేన్సర్‌ల గుర్తింపు కోసం వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహిస్తారన్నారు. అసాధారణ కేసులను వైద్యాధికారులు పరీక్షించి, అనుమానితులను మంగళ, శుక్రవారాల్లో ఫాస్ట్ ట్రాక్ ఛానెల్‌తో కెజిహెచ్ ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్‌కి సూచిస్తారని చెప్పారు. జిల్లా ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

14 నుండి వీఎంఆర్‌డిఏ బాలల ప్రాంగణంలో కార్యక్రమాలు పున: ప్రారంభం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వీఎంఆర్‌డిఏ బాలల ప్రాంగణంలో ఈ నెల 14 నుంచి పిల్లల సంబంధిత కార్యక్రమాలు పున్ణ ప్రారంభమవుతాయని మెట్రోపాలిటన్ కమిషనర్ కెఎస్.విశ్వనాథన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నెహ్రూ జయంతి (బాలల దినోత్సవం)ని పురస్కరించుకొని ఆ రోజు నుండి పిల్లల కార్యక్రమాలు ప్రతి 15 రోజులకొకసారి కొనసాగిస్తామని తెలిపారు. హౌ టు గెట్ గ్రిప్ ఆన్ ఇంగ్లీష్, పబ్లిక్ స్పీకింగ్, ఓరియంటేషన్ ఆన్ మ్యూజిక్, డ్రాయింగ్ అండ్ పెయింటింగ్, సైన్స్ రిలేటెడ్ టాపిక్స్, స్టోరీ టెల్లింగ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, క్విజ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోడింగ్, స్కిల్ రెక్విడ్ ఫర్ చిల్డ్రన్ ఇన్ ద ట్వంటీ ఫస్ట్ సెంచరీ, కల్లిగ్రఫీ, హౌ టు ఎంజాయ్ మ్యాథ్స్ వంటి అంశాలతో పాటు పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ తదితర అంశాలపై ఉచితంగా అనుభవజ్ఞులైన శిక్షకులచే శిక్షణ ఇప్పించనున్నట్లు తెలిపారు. చిన్నపిల్లల చిత్రాలను ప్రదర్శిస్తామన్నారు. ఈ సదవకాశాన్ని నగరంలోని చిన్నారులు వినియోగించుకోవాలని కోరారు.

శ్రీ విశ్వ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : శ్రీ విశ్వ కళాశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి సుమారు 40 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురైన నేపథ్యంలో ఆ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ డిమాండ్ చేసింది. సంఘం నాయకులు సోమవారం శ్రీ విశ్వ కళాశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. అనంతరం కాలేజీకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. ఇంటర్మీడియట్ బోర్డు ఆర్‌ఐకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్ఐ విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు జి.అజయ్ మాట్లాడుతూ ఆదివారం రాత్రి శ్రీ విశ్వ కళాశాల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ వల్ల విద్యార్థులు ఆసుపత్రుల పాలయ్యారని, తక్షణమే శ్రీ విశ్వ కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై అధికారులు విచారణ చేయాలన్నారు. కళాశాలల హాస్టల్స్‌లో ఇలాంటి ఫుడ్ పాయిజన్ ఘటనలు నిరంతరం జరుగుతున్నాయని, అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటరమణ, సాయితేజ, తదితరులు పాల్గొన్నారు.

సెవెన్ హిల్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

నిరసన తెలుపుతున్న హాస్పిటల్ వర్కర్స్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న ఎంజిఎం సెవెన్ హిల్స్ హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విశాఖ జిల్లా హాస్పిటల్ అండ్ నర్సింగ్ హోమ్స్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి వై.రాజు డిమాండ్ చేశారు. సోమవారం యూనియన్ ఆధ్వర్యాన కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎంజిఎం సెవెన్ హిల్స్ హాస్పిటల్లో పని చేస్తున్న కార్మికులను యాజమాన్యం తీవ్ర వేధింపులకు గురి చేస్తోందన్నారు. హాస్పిటల్ ఆర్థిక సంక్షోభంలో ఉంది కాబట్టి కార్మికులను తొలగిస్తున్నామని యాజమాన్యం కుంటుసాకు చెప్పి, కార్మికులను నిర్బంధించి నోటీసులపై హెచ్‌ఆర్ అధికారి భాను సంతకాలు చేయించడం చట్ట విరుద్ధమన్నారు. మరో పక్క కొత్తగా కాంట్రాక్టు కార్మికులను ఉద్యోగాల్లో పెట్టుకోవడం దారుణమన్నారు. సంవత్సరాల తరబడి పని చేస్తున్న సీనియర్ కార్మికులను తొలగించడం సముచితం కాదన్నారు. సెవెన్ హిల్స్ యాజమాన్యంపై ఇప్పటికే అనేక ఫిర్యాదులు లేబర్ డిపార్టుమెంట్‌కు ఇచ్చినప్పటికీ స్పందన లేదన్నారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ సమగ్రంగా దర్యాప్తు జరిపి న్యాయం చేయాలన్నారు. సీనియర్ కార్మికులకు ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకోవాలని, 15 రోజుల బకాయి జీతాలను ఫెనాల్టీతో సహా చెల్లించాలని, ఇంక్రిమెంట్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కోసం వినతి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖ జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరి పిల్లలకూ స్కూల్ ఫీజులో 50 శాతం రాయితీ కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్‌కు ఎపి వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) జిల్లా కార్యవర్గం విజ్ఞప్తి చేసింది. సోమవారం ఫెడరేషన్ నాయకులతో పాటు ఎపి బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్, ఎపి స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియన్ల నాయకులు కలెక్టర్‌ను కలిసి స్కూల్ ఫీజు రాయితీ విషయమై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఎపిడబ్ల్యుజెఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్షులు పి.నారాయణ అందుకు సంబంధించిన వివరాలను కలెక్టర్‌కు తెలియజేశారు. తాజాగా తూర్పుగోదావరి, గుంటూరు జిల్లాల్లో అక్కడి జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు. 2016 నుంచి విశాఖ ఉమ్మడి జిల్లాలో జర్నలిస్టులకు ఫీజు రాయితీ కల్పించిన ఉత్తర్వులను కలెక్టర్‌కు సమర్పించారు. వాటిని పరిశీలించిన అనంతరం కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. విశాఖ జిల్లాలోనూ జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజు రాయితీ కల్పించే విషయమై తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు బి.శివప్రసాద్, ప్రభాకర్, బ్రాడ్‌కాస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి కింతాడ మదన్, స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వివిఎస్.జగన్మోహన్, కార్యదర్శి కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

వినతుల వెల్లువ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి ప్రధాన కార్యాలయంలో చేపట్టిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'కు సోమవారం 106 వినతులు వచ్చాయి. కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్‌తో కలిసి నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఫిర్యాదులను సంబంధిత అధికారులు నిర్ణీత సమయంలో పరిష్కరించాలన్నారు. పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ వినతులు స్వీకరించారు. 75 ఫిర్యాదులు అందాయి.

పింఛను ఇప్పించండి మహా ప్రభో..

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా గ్రంథాలయ సంస్థకు చెందిన 1239 మంది పెన్షనర్లకు అక్టోబర్ నెల పెన్షన్ నేటి వరకు జమ కాలేదని, దీంతో పింఛన్ మీదే ఆధారపడి బతుకుతున్న వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థల పింఛనుదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.మల్లేశ్వర రావు సిఎం చంద్రబాబుకు, రాష్ట్ర విద్య, గ్రంథాలయ శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. సోమవారం ఈ మేరకు ఈ - మెయిల్ ద్వారా ఆయన వినతిపత్రం పంపించారు.

భవన నిర్మాణ కార్మికుల చలో కలెక్టరేట్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : తమ సమస్యలను పరిష్కరించాలంటూ భవన నిర్మాణ కార్మికులు భవన నిర్మాణ కార్మిక సంఘం (ఎపిఐయుసి) ఆధ్వర్యాన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ క్రమంలో పలువురిని పోలీసులు అరెస్టు చేశారు. తొలుత భవన నిర్మాణ కార్మికులు జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరారు. కలెక్టరేట్ ర్యాలీకి అనుమతి లేదని పోలీసులు వారిని అడ్డుకోగా పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసు వాహనాలు తెప్పించి బలవంతంగా నిరసనకారులను అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ, జిల్లా అధ్యక్షులు కోట సత్తిబాబు సహా 20 మంది ఉన్నారు.

డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్‌పై ప్రచారం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : కేంద్ర ప్రభుత్వ పింఛనుదారుల కోసం డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ప్రచారాన్ని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విశాఖలో ప్రారంభించింది. జాతీయంగా డిసిఎల్ క్యాంపెయిన్ 3.0 పేరిట ఈ ప్రచారం సాగుతోంది. ఈ ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ప్రణాళికలు రచించినట్లు బ్యాంకు సిబ్బంది తెలిపారు.

పత్రికా ప్రకటన

విశాఖపట్నం, విశాలాక్షి నగర్ కాపురస్తులు **కంచుబారికి లేటు అప్పారావు గారి కుమారుడు కంచుబారికి సన్యాసినాయుడు** యివ్వనంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, మా పూర్వార్జిత బాపతు, వైజాగ్ రూరల్ మండలం, విశాలాక్షి నగర్‌లో **ర్.స. నెం. 134/1 రులో 0-46లు మరియు 134/2 రులో 0-13లు వెరశి 0-59లు అనగా 2855 చ.గ.లు** ఖాళీ నివేశ స్థలము నా స్వాధీన హక్కు భుక్తములలో కలదు. సదరు ఖాళీ స్థలము ఇతరులు అమ్మజూపినా, ఆక్రమించుటకు ప్రయత్నించినా నేను తీసుకొనే సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

ఇట్లు:
కంచుబారికి సన్యాసినాయుడు
సెల్: 8500743323

మహారాజశ్రీ కొవ్వూరు జిల్లా జడ్జివారి కోర్టులో(మోటార్ ఆక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్):కొవ్వూరు
MVOP.No.49/2022
పిటీషన్:
శ్రీ బండ్రెడ్డి సూర్యచంద్ర రావు ...పిటీషనర్
మరియు
శ్రీ భలివాడ శ్రీనివాసరావు, తండ్రి, తవితబాబు, ప్లాట్ నెంబర్ 403, బృందావనం హైట్స్, సుజాత నగర్, పెందుర్తి దగ్గర, విశాఖపట్నం జిల్లా. ...2వ రెస్పాండెంట్

పై నెంబర్ దావాలో మీకు కోర్ట్ ద్వారా మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు బుద్ధి పూర్వకంగా తీసుకొనకుండా నిలువరించు చున్నందున , శ్రీ కోర్టు వారు సబ్ స్టిట్యూట్ సర్వీసు ద్వారా ఆర్డర్ వేసినందున పై నెంబర్ పిటీషన్‌లో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల మీరు ది.15-11-2024 తేదీన ఉదయం గం.10.30 ని॥లకు పై కోర్ట్ వారి ఎదుట హాజరయి తెలియజేసుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించడమగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వై.ప్రకాశరావు
అడ్వకేట్,కొవ్వూరు
కొవ్వూరు తూర్పుగోదావరిజిల్లా
తేది.12-11-2024

మహారాజశ్రీ గజపతినగరం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 23 / 2020
బిటీషన్:
కరిమిన ఉమామహేశ్వరరెడ్డి . . . వాది
అండ్:
బట్నా లక్ష్మణరావు . . . ప్రతివాది
టు:
బట్నా లక్ష్మణరావు, తండ్రి సింహాచలం 50 సం॥లు, డో.నెం. 40-35-38/13, SF-2, జగన్నాధపురం, అక్కయ్యపాలెం, విశాఖపట్నం – 530016 . . . ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్సు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్య పూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున ది **18-11-2024 సం॥రం॥ తేదీ ఉదయం 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరుగారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరుఅయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వులు అనుసరించి)

SINDHURI PARAVADA
Advocate, Vizianagaram
Cell : 8247411845

IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.999/2024

Between:
Sri Sammeta Durga ...Plaintiff
And:
Sri Pappala Surya Prakash Rao ...Defendant

SUMMONS

To, **The Defendant:**
Sri Pappala Surya Prakash Rao,
S/o. Rama Rao,Hindu,
aged about 35 years,
Private Employee,
R/at Dimili Village & Post,
Rambilli Mandal,
Anakapalle District-531061.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **04-12-2024** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **04-12-2024 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.
(By Order of the Hon'ble Court)

N.P. RAJU,
Advocate for plaintiff
Visakhapatnam

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

అబుల్‌కలాం ఆజాద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అనకాపల్లి కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-యంత్రాంగం

భారతరత్న, స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు సోమవారం పలుచోట్ల ఘనంగా జరిగాయి.

అనకాపల్లి : అనకాపల్లి కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరం ఆజాద్ చిత్ర పటానికి కలెక్టరు విజయ క్రిష్ణన్, జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవి, మైనారిటీ వర్గ ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జామియా మసీదు ప్రెసిడెంటు పిఎస్ఎన్.హుస్సేన్, డిఆర్ఓ బి.దయానిధి, మైనారిటీ సంక్షేమశాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు సత్యపద్మ, ప్రభుత్వ ఖ్వాజీ షేక్ అబ్దుల్లా, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి ఎస్పీ తుహిన్ సిన్హా పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన్‌రావు, ఎస్‌బి డీఎస్పీ బి.అప్పారావు, ఇన్‌స్పెక్టర్ లక్ష్మణమూర్తి, బాల సూర్యారావు, లక్ష్మి పాల్గొన్నారు.

స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో చైర్మన్ దాడి రత్నాకర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వైకుంఠరావు తదితరులు మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు నివాళులర్పించారు.

సబ్బవరం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన ఆదర్శాలను నేటి యువత అనుసరించాలని వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి.శంకర్ సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎస్.సత్యనారాయణ, ఎంవి.రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ గణేష్ లెక్కల పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని కలెక్టరేట్ విసి హాలులో ఘనంగా నిర్వహించారు. ముస్లిం పెద్దలతో కలిసి ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బిహెచ్.భవానీ శంకర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి జ్యోతి మాధవి పాల్గొన్నారు.

భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ డైట్‌లో విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి ఆజాద్ చిత్ర పటానికి డైట్ ప్రిన్సిపల్ జ్యోతికుమారి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎల్.సుధాకర్, జిజిఎస్.నాగేశ్వరరావు, జి.రవి, ఎస్.త్రినాథరావు, జె.మాధవి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్.విష్ణుమూర్తి అధ్యక్షతన జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఒ డాక్టర్ ప్రవీణ, అధ్యాపకులు ప్రసాద్, పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

9 కిలోల వన్యమృగం మాంసం పట్టివేత

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ / కోటవురట్ల : కోటవురట్ల మండలంలో బంగారి అప్పారావు అనే వ్యక్తి ఇంట్లో 9కిలోల వన్యమృగం కణుజు మాంసం లభ్యమైందని నర్సీపట్నం అటవీ రేంజర్ లక్ష్మణదాస్ తెలిపారు.. ముందస్తు సమాచారం మేరకు సిబ్బందిని పంపించి తనిఖీలు చేయగా, అప్పారావు అనే వ్యక్తి ఇంట్లో కణుజు మాంసం పట్టుబడిందన్నారు. కణుజు మాంసాన్ని స్వాధీనం చేసుకోవడంతోపాటు అప్పారావును అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.నిందితుడిపై 41ఎ కేసు నమోదు చేసి, వన్యమృగాన్ని వధించడంలో ఇంకెవరి ప్రమేయమైనా ఉందేమో అనే కోణంలో విచారించి, వారిపైనా చర్యలు తీసుకుంటామన్ని అటవీ శాఖ బీట్ ఆఫీసర్ నూకరాజు తెలిపారు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -యంత్రాంగం

గోపాలపట్నం : జివిఎంసి 91వ వార్డు పరిధి బాజీజంక్షన్ నుంచి పాతగోపాలపట్నం వెళ్లే రహదారి నిర్మాణానికి తెలుగుదేశంపార్టీ వార్డు అధ్యక్షుడు నారిపిన్ని సత్తిరాజు స్థానిక నాయకులతో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే గణబాబు ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికారంలోనికి రాగానే ఈ రహదారి సమస్యను పరిష్కారిస్తానని హామీ ఇచ్చారని, ఆ హామీ మేరకు జివిఎంసి నుంచి 34 లక్షలు మంజూరు చేయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మధురవాడ : జివిఎంసి 5వ వార్డులో పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ మొల్లి హేమలత సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సహకారంతో వార్డులో దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం దొరికిందన్నారు. సుమారు రూ.10 కోట్లతో వార్డులో పలు అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకుని రోడ్లు, కల్వర్టులు, పార్కుల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఎన్‌టిఆర్ హుదూద్, జెఎన్ఎన్‌యుఆర్ఎమ్ కాలనీలో తాగునీటి సమస్య, యుజిడి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, నాయకులు నమ్మి శ్రీను, ఈగల రవి, కొండపు రాజు, జనసేన నాయకులు శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గీతంలో బాలల సైన్స్ కాంగ్రెస్

ప్రజాశక్తి -మధురవాడ : బాలల్లో శాస్త్ర విజ్ఞానం పట్ల ఆసక్తిని పెంచడానికి, నూతన ఆలోచనలను ప్రోత్సహించడానికి జవహర్ నవోదయ విద్యాలయ సమితి (జెఎన్‌వి) ఆధ్వర్యాన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా ప్రాంతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ -2024 సోమవారం ఘనంగా ప్రారంభమైంది. దక్షిణ భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ రాష్ట్రాల నుంచి జవహర్ నవోదయ విద్యాలయాల విద్యార్థులు, అధ్యాపకులు, ప్రిన్సిపల్స్ ఈ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు హాజరయ్యారు. బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ముఖ్యఅతిథిగా హాజరైన గీతం ఇన్‌చార్జి వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ, నైపుణ్యంతో కూడిన, బాధ్యత తెలిసిన భావితరాల కోసం దేశం ఎదురుచూస్తుందన్నారు. విజ్ఞానానికి పరిధులు లేవని సైన్స్ సహా అన్ని శాస్త్రాలు మనిషి ఎదగడానికి ముఖ్యమైనవని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు.

గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్, శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత ప్రముఖ భూభౌతిక శాస్త్రవేత్త ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులకు ఆసక్తి ఉన్న రంగంలో ఎదగడానికి అవకాశం కల్పిస్తే దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్తలుగా, నిపుణులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. నూతన విద్యా విధానం నేటి యువతరం సమగ్ర వ్యక్తిత్వ వికాసంతో ఎదగడానికి అవకాశం కల్పిస్తోందన్నారు. నవోదయ విద్యాలయ సమితి అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ ఇ.ఉమాపతిరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచడానికి 2005 నుంచి బాలల సైన్స్ కాంగ్రెస్ నిర్వహిస్తున్నామని, ఆంధ్రప్రదేశ్‌లో మొదటి సారిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.వేదవతి మాట్లాడుతూ, శాస్త్ర విజ్ఞానంలో వస్తున్న మార్పులు, ఆసక్తికర పరిశోధనలపై ప్రసంగాలతో పాటు విద్యార్థులకు గీతంలోని అధునాతన ప్రయోగశాలలను సందర్శించే అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, జవహర్ నవోదయ విద్యాలయ సమితి విశాఖ ప్రిన్సిపల్ డాక్టర్ వై.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. బాలల సైన్స్ కాంగ్రెస్‌లో భాగంగా విద్యార్థుల చిత్రాల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది.

అతిథులకు జ్ఞాపికలను అందిస్తున్నగీతం ప్రతినిధులు

ఆక్రమణ భూములు స్వాధీనం

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని రామవరం పంచాయతీ జిఎస్ అగ్రహారంలో ఆక్రమణకు పాల్పడిన స్థలాన్ని సోమవారం రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సర్వేనెంబర్ 1 గ్రామ కంఠంలో సుమారు 12 సెంట్లు స్థలాన్ని కొంతమంది కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నట్లు అందిన సమాచారం మేరకు ఆర్ఐ ఉమాదేవి, విఆర్ఓ వరహాలు సంఘటనా స్థలానికి జెసిబితో చేరుకున్నారు. రెవెన్యూ అధికారులపై ఆక్రమణదారులు తిరగబడ్డారు. గ్రామానికి చెందిన కొంతమంది ఆర్ఐ, విఆర్ఓపై దుర్భాషలాడి జెసిబి డ్రైవర్‌పై చేయి చేసుకున్నారు. దాడి చేసిన వారిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. దీనిపై తహశీల్దార్ పేర్ల శ్యామ్‌ప్రసాద్ విలేకర్లతో మాట్లాడుతూ, ప్రభుత్వ స్థలాలను ఎవరైనా ఆక్రమించుకుంటే చట్టపరంగా చర్యలు తప్పవని, రెవెన్యూ అధికారులపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దుర్గంధంపై మహిళల ఫిర్యాదు

ప్రజాశక్తి -తగరపువలస : తమ కాలనీకి అనుకుని ఉన్న చెరువులో నీరు నిల్వ ఉన్నప్పుడు వచ్చే దుర్గంధం భరించలేక పోతున్నామని, వర్షాలు కురిసేటప్పుడు తమ ఇళ్లను వర్షపు నీరు ముంచెత్తుతోందని డ్రెయినేజీ సదుపాయం కల్పించాలని కోరుతూ జివిఎంసి ఒకటో జోన్ కార్యాలయంలో సోమవారం చిల్లపేట, సుభీభవ లే-అవుట్‌లో ఉన్న కొందరు మహిళలు ఫిర్యాదు చేశారు. చెరువు నీరు, వర్షపు నీరు, ఇతర ప్రాంతాల వాడుక నీరు నేరుగా తమ కాలనీలోకి వస్తుండడంతో తాము అనేక అవస్థలు పడుతున్నామని, రోగాల బారిన పడుతున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ కాలనీకి డ్రెయినేజీ సదుపాయం కల్పించాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో కాలనీవాసులు వీరబాబు, రామారావు, లక్ష్మి తదితరులు ఉన్నారు.

నూతన విద్యా విధానంపై సదస్సు

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : దేశ యువతను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మలచడమే నూతన విద్యా విధానం లక్ష్యమని ఎయు విసి ఆచార్య జి.శశిభూషణరావు అన్నారు. ఎయు విద్యా విభాగం ఆధ్వర్యాన రెండు రోజుల జాతీయ సదస్సు "ఈక్విటీ డైవర్సిటీ అండ్ ఇంక్లూషన్ ఇన్ఎన్ఇపి-2020 ఇష్యూస్, కన్సర్న్స్ అండ్ ఛాలెంజెస్"ను ఆయన ప్రారంభించారు.

మద్యం దుకాణాన్ని తొలగించాలి

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి ఒకటో వార్డు కొండపేట మార్గంలో నిత్యం జన సమర్థంగా ఉన్న ప్రాంతంలో ఏర్పాటుచేసిన మద్యం దుకాణాన్ని తొలగించాలని కోరుతూ స్థానిక ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ కార్యాలయంలో సోమవారం దళిత సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. మద్యం దుకాణం ఏర్పాటు వల్ల అటుగా వెళ్లే మహిళలు, విద్యార్థినులు చాలా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాటిపూడి అప్పలరాజు, సామంతుల సత్తిరాజు, నరసింగరావు, శివ పాల్గొన్నారు.

జాతీయ ఘట్కా పోటీలకు ఇన్వెంటివ్ ప్రైమ్ అకాడమీ విద్యార్థులు

జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ప్రజాశక్తి -ఆనందపురం: రాష్ట్రస్థాయి ఘట్కా పోటీలలో ఇన్వెంటివ్ ప్రైమ్ అకాడమీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు అకాడమీ నిర్వాహకులు రొంగలి వెంకటేశ్వర్‌రావు, కోచ్ లెంక అప్పలరాము తెలిపారు. ఈ నెల 9, 10 తేదీలలో చిత్తూరులో జరిగిన రాష్ట్రస్థాయి ఘట్కా పోటీలలో ఇన్వెంటివ్ ప్రైమ్ అకాడమీ నుండి 32 మంది విద్యార్థులు పాల్గొనగా శ్రీ వెంకట్ విద్యాపీఠ్ (కొంత్యాం) విద్యార్థులు 4 గోల్డ్ మెడల్స్, 6 సిల్వర్ మెడల్స్, శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్ (వేములవలస) విద్యార్థులు 3 గోల్డ్ మెడల్స్, 1 సిల్వర్ మెడల్, కొంత్యాం జిల్లా పరిషత్ స్కూల్ విద్యార్థులు 3 గోల్డ్ మెడల్స్, ఆకాష్ కాలేజీ విద్యార్థులు 2 సిల్వర్ మెడల్స్ సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని వివరించారు. ఎంపికైన విద్యార్థులను శ్రీ వెంకట్ విద్యాపీఠ్ చైర్మన్ రొంగలి వెంకటేశ్వరరావు, కరస్పాండెంట్ పద్మ, ప్రిన్సిపల్ సత్యవేణి, ఇన్వెంటివ్ ప్రైమ్ అకాడమీ ఘట్కా కోచ్ లెంక అప్పలరాము, శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం ప్రిన్సిపల్ ఆత్మకూరి గణేష్, జెడ్‌పిహెచ్ స్కూల్ డ్రాయింగ్ మాస్టర్ రామ్మోహన్‌రావు అభినందించారు. డిసెంబర్ 2 నుంచి 7వ తేదీ వరకు జరిగే జాతీయస్థాయి ఘట్కా పోటీలలో విజయం సాధించి రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివి

- మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

ప్రజాశక్తి - ఆరిలోవ : తుపాను కారణంగా విజయవాడలో ముంపునకు గురైన ప్రజలకు జివిఎంసి పారిశుద్ధ్య కార్మికులు చేసిన సేవలు ఎనలేనివని మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. విజయవాడ ముంపు ప్రాంతాలలో 15 రోజులు పాటు సేవలందించిన జివిఎంసి 11 నుంచి 19 వార్డుల పారిశుద్ధ్య కార్మికులకు ఆరిలోవలోని మేయర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆమె దుస్తులు పంపిణీచేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, సేవలందించిన కార్మికులకు చిరు సత్కారం చేయడం మానవతా దృక్పథమన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ బంగారురాజు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఏయులో సిపి బ్రౌన్ జయంతి

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో సిపి బ్రౌన్ 226 జయంతిని తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య అప్పారావు మాట్లాడుతూ, సి.పి.బ్రౌన్ తెలుగు సాహిత్యానికి ఆధ్యం పోశారని, సాహిత్యం ఉన్నంత కాలం బ్రౌన్ చిరస్మరణీయుడు అని పేర్కొన్నారు. ఆంగ్ల శాఖాధిపతి బెన్నీ మాట్లాడుతూ, సిపి బ్రౌన్ సాహిత్యానికి చేసిన సేవ మరువలేనిదన్నారు. ముఖ్య అతిథి ఆచార్య వెలమల సిమ్మన్న మాట్లాడుతూ, అమూల్యమైన తాళపత్ర గ్రంథాల సేకరణ, సంస్కరణలో, పరిష్కరణలో, ముద్రణలో, వ్యాకరణ రచన, నిఘంటు నిర్మాణం, రచనలు, వ్యాసాలు, తెలుగు వాచకం రాయడంలో తెలుగువారికి ఆదర్శప్రాయుడు, మార్గదర్శి ప్రొఫెసర్ సిపి బ్రౌన్ అన్నారు. పరవస్తు ఫణిశయన సూరి మాట్లాడుతూ, వేమన లాంటి మహాకవిని బయటికి తీసి ఎన్నో తెలుగు సాహిత్య తాళపత్ర గ్రంథాల్ని ప్రజలకు సిపి బ్రౌన్ చేరవేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పి.కన్నయ్య, డాక్టర్ ఈశ్వరమ్మ, డాక్టర్ లావణ్య, డాక్టర్ వెంకటస్వామి, డాక్టర్ రత్నశేఖర్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ సీతారత్నం, డాక్టర్ గిరీష్ కుమార్, డాక్టర్ ఎం.దాసు, డాక్టర్ ఎం.ప్రతాప్, డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని అడ్డుకోవాలి

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు పుణ్యవతి

ప్రజాశక్తి -ములగాడ : విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను ప్రజలంతా కలిసి అడ్డుకోవాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.పుణ్యవతి పిలుపునిచ్చారు. సిపిఎం మల్కాపురం జోన్ 9వ మహాసభను వెంకన్నపాలెంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా సీతారాంఏచూరి, జి.సన్యాసిరావు, కె.సూర్యనారాయణ, బి.సూర్యనారాయణ, టి.అప్పలస్వామి, పి.లక్ష్మి చిత్రపటాలకు సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, బొట్టా ఈశ్వరమ్మ, పూలమాలలువేసి నివాళులర్పించారు. మూడేళ్ల కాలం నివేదికను పార్టీ జోన్ కార్యదర్శి పి.పైడిరాజు ప్రవేశపెట్టారు. నివేదికను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.పుణ్యవతి హాజరై మాట్లాడుతూ, హెచ్‌పిసిఎల్, షిప్‌యార్డు, డాక్‌యార్డు తదితర ప్రభుత్వ రంగ పరిశ్రమలు ఉండడంవల్ల మల్కాపురం ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ పరిశ్రమలను నిర్వీర్యం చేస్తున్నారని, ప్రయివేటీకరణకు పూనుకుంటున్నారని విమర్శించారు. యువతకు ఉపాధిలేక నిరుద్యోగ సమస్యతో బాధపడుతుంటే విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మకానికి పెట్టారని, దీన్ని ప్రజలంతా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.

సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడుతూ, స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన టిడిపి కూటమి ఇప్పుడు కార్మికులను మోసం చేస్తోందన్నారు. ప్రభుత్వరంగ పరిశ్రమలు ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం సూపర్ -6 పథకాల అమలులో విఫలమైందన్నారు. మరోపక్క ట్రూఅప్ ఇంధన సర్దుబాటు పేరుతో కరెంటు చార్జీ పెంచడం దుర్మార్గం అని పేర్కొన్నారు. అధిక ధరలు, మహిళలకు రక్షణ కల్పించాలంటూ సిపిఎం చేపట్టిన ప్రజాపోరులో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభకు అధ్యక్షవర్గంగా కె.పెంటారావు, ఆర్.విమల, ఎల్.కృష్ణ వ్యవహరించారు.

మహాసభలో మాట్లాడుతున్న పుణ్యవతి, వేదికపై జగ్గునాయుడు తదితరులు

తీర్మానాలు

మహాసభలో 16 అంశాలపై సిపిఎం మల్కాపురం జోన్ నాయకులు ఆర్.లక్ష్మణమూర్తి తీర్మానాలు ప్రవేశపెట్టారు. పరిశ్రమలలో స్థానికులకు 70 శాతం ఉపాధి కల్పించాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దుచేయాలని, 200 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించి పేదలకు వైద్యం అందించాలని, గంగవరం, హెచ్‌పిసిఎల్, కోరమండల్ నుంచి వస్తున్న కాలుష్యాన్ని అరికట్టాలని, డాక్‌యార్డు వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, ప్రభుత్వ జూనియర్ కాలేజి ఏర్పాటు చేయాలని పలు తీర్మానాలు చేయగా, జోన్ నాయకులు ఎస్.ప్రసాద్ బలపర్చారు. సభ ఆమోదించింది.

జోన్ కార్యదర్శిగా పైడిరాజు

సిపిఎం మల్కాపురం జోన్ కార్యదర్శిగా పి.పైడిరాజు, జోన్ కమిటీ సభ్యులుగా ఆర్.లక్ష్మణమూర్తి, కె.పెంటా రావు, పివి.భాస్కర రావు, ఎన్.శ్రీనివాసరావు, కె.రమణ వి.బాబూరావు, ఎస్.ప్రసాద్, ఎల్.కృష్ణ, ఎ.సత్యారావు, ఆర్.విమల, బి.మమత, వై.కల్యాణి, పి.రామారావు, బి.శ్రీను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు అక్కయ్యపాలెం జెసిఎల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ఫైల్ మీద మొదటి సంతకం పెడతామని చెప్పిన నేతలు అధికారంలోకి వచ్చినా నేటికీ అమలు జరపలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికుల ప్రయోజనం కోసం ఏర్పడిన సంక్షేమ బోర్డు నిధులు వినియోగంపై చర్చించి చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఉచిత ఇసుక ఆచరణలో అమలుకావడంలేదన్నారు. ఇసుక మాఫియాను అరికట్టాలని డిమాండ్‌చేశారు. అనంతరం లేబర్ కమిషనర్ కార్యాలయంలో పర్యవేక్షణ అధికారి రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఎఐటియుసి నాయకులు ఆర్.శ్రీనివాసరావు, కె.సత్యనారాయణ, కె.సత్యాంజనేయ, ఎం.మన్మథరావు, ఎస్‌కె.రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక రీచ్‌లను ప్రభుత్వమే నిర్వహించాలి

ప్రజాశక్తి -గాజువాక : ఇసుక తవ్వకాలను, స్టాక్ యార్డులను ప్రయివేటు ఏజెన్సీలకు ఇవ్వడం అన్యాయమని, ప్రభుత్వమే నిర్వహించాలని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం (ఎఐటియుసి) గాజువాక నియోజకవర్గం కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ, నాయకులు కెంగువ అచ్యుతరావు అన్నారు. ఈ మేరకు కొత్త గాజువాక లేబర్ పాయింట్ వద్ద సోమవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని కోరారు. రాష్ట్రంలో 25 లక్షలకు పైగా కార్మికులు సంక్షేమ బోర్డులో సభ్యులుగా ఉన్నారని, గత అనేక సంవత్సరాలుగా రాష్ట్రంలో బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా వచ్చిన నిధులను ఉపాధి పొందే కార్మికులకు చెందకుండా ప్రమాదంలో చనిపోయిన వారి క్లైములను పెండింగ్‌లో ఉంచడం, వారికి నష్టపరిహారాన్ని ఇవ్వకుండా కాలయాపన చేయడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. లేబర్ ఆఫీస్ ద్వారా భవననిర్మాణ కార్మికులందరికీ గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కోరారు. తాపీ మేస్త్రిలకు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందిపూడి దుర్గారావు, పిల్లా ఈశ్వరరావు, పిల్లా శ్రీను, రమణ, రాజు, కె.వనజాక్షి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పెందుర్తి : ఉత్తరాంధ్ర కరువు, వలసలు - విద్యా, ఉపాధి రంగ సమస్యలు - కర్తవ్యాలు" అనే అంశంపై ఈ నెల 15న పిడిఎస్‌ఒ ఆధ్వర్యాన విజయనగరంలో నిర్వహించే సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌ఒ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.రుద్రి మాట్లాడుతూ, అనాదికాలంగా ఉత్తరాంధ్రా ప్రాంతాన్ని కరువు, వలస ప్రాంతంగా ఉంచే విధానాలనే అన్ని పాలక పార్టీలు కొనసాగిస్తున్నాయని విమర్శించారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో పుష్కలమైన సాగు భూములు, నదులు ఉన్నాయని తెలిపారు. గత 15 ఏళ్లలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలైన జ్యూట్, సుగర్ ఫ్యాక్టరీలను మూసివేయడంతో రైతులు, కార్మికుల వలసలు మరింతగా పెరిగాయన్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడానికి పూనుకుంటున్నారని తెలిపారు. చదువుకున్న యువత సర్టిఫికెట్లు పట్టుకొని ఉపాధి కోసం పట్టణాలకు, పక్క రాష్ట్రాలకు పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ప్రాంతంలోని కొన్ని మండలాల్లో ప్రభుత్వ డిగ్రీ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్, ఐటిఐ కాలేజీలు లేని పరిస్థితి ఉందన్నారు. ఎన్ఇపి -2020 అమలు చేసి ఈ ప్రాంతంలో అనేక ప్రాథమిక పాఠశాలలను మూసివేశారని తెలిపారు. 2006 నుంచి ఆంధ్ర యూనివర్సిటీలో నియామకాలు లేవన్నారు. అనేక కోర్సులను కూడా ఎత్తి వేశారని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం నోచుకోని గ్రామాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఈ సమస్యలను అధికారంలోకి వచ్చే ఏ పాలక పార్టీలూ పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌ఒ సభ్యులు పార్థు, చేతన్, తేజ పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వాల నమోదు

ప్రజాశక్తి -యంత్రాంగం

ఆనందపురం : తర్లువాడ పంచాయతీ ప్రకృతివానిపాలెంలో సోమవారం టిడిపి సభ్యత్వ నమోదును సర్పంచ్ బిఆర్‌బి నాయుడు ఆధ్వర్యాన నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తాట్రాజు అప్పారావు, ఎ.ఆదినారాయణ పాల్గొన్నారు.

మధురవాడ : జివిఎంసి 7వ వార్డు పరిధి కళానగర్‌లో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాగోతి శివాజీ, పిళ్లా వెంకటరావు, నాగోతి అప్పలరాజు, నాగోతి రాము, నాగోతి సూర్య ప్రకాష్, పిల్లా కృష్ణ, కానూరి అచ్యుతరావు, పోతిన తాతారావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలు

నెట్‌బాల్ పోటీల ముగింపులో మాట్లాడుతున్న శివశంకర్

ప్రజాశక్తి -ఉక్కునగరం : జివిఎంసి 87వ వార్డు పరిధి కణితి జిల్లా ప్రాథమిక పాఠశాలలో మూడు రోజులుగా జరుగుతున్న అండర్-14 రాష్ట్రస్థాయి బాల బాలికల నెట్ బాల్ పోటీలు ముగిశాయి. ఈ పోటీలలో రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాల నుంచి బాలబాలికల జట్లు పాల్గొన్నాయి. మొదటి స్థానంలో మన విశాఖ జట్టు నిలిచాయని స్కూల్ యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్ఎంఇ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్, 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం హాజరయ్యారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ, పిల్లలు చదువుతోపాటు ఆటల్లోనూ మంచి నైపుణ్యం కనబర్చాలని కోరారు. బొండా జగన్నాథం మాట్లాడుతూ, కార్యక్రమాన్ని విజయవంతంగా జరిపించిన స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వర్రే రాంబాబు, కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ, ఆనంద్ కుమార్, జాన్ రమేష్, కిరణ్, పాల్, స్కూల్ ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రకాష్, మన్నాజీ, నారాయణరావు, 13 జిల్లాల నుంచి వచ్చిన కోచ్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కల పంపిణీ

ప్రజాశక్తి -ఉక్కునగరం :ఉక్కునగరంలోని డి-పాల్ స్కూల్, తరుమిత్ర ఎకో క్లబ్ ఆధ్వర్యాన కూర్మన్నపాలెం కూడలిలో మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ కేశవరావు మాట్లాడుతూ, మొక్కలు పెంచడాన్ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఒకే వేదిక ద్వారా 3 వేల మొక్కలు పంపిణీ చేయాలన్న ఆలోచన చాలా గొప్పదన్నారు. ప్రతి ఇంటా ఒక మొక్క నాటితే రాష్ట్రమంతా హరితహారంగా మారుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ అనీష్ మాథ్యూ, 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం, కూటమి నాయకులు సోమన్న, నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ సాజీ, డీన్ ఆఫ్ స్టడీస్ ప్రవీస్ మథియాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్రోహ దినాన్ని జయప్రదం చేయాలి

ప్రజాశక్తి -ములగాడ : కేంద్ర ప్రభుత్వం ఇపిఎఫ్ 95 పెన్షన్ ప్రవేశపెట్టిన రోజు నవంబర్ 16న ఏటా మాదిరిగానే చేపట్టే విద్రోహ దినాన్ని జయప్రదం చేయాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ (ఎపిఆర్‌పిఎ) నాయకులు పిలుపునిచ్చారు. అసోసియేషన్ ప్రాంతీయ సమావేశాన్ని సోమవారం మల్కాపురం సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. సిహెచ్ తమ్మారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కె.నూకరాజు మాట్లాడుతూ, పెన్షన్‌పై ప్రస్తుత పరిస్థితిని, జిల్లా కమిటీ నిర్ణయాలను వివరించారు. సమస్యలు ప్రభుత్వం దృష్టికి వెళ్లేలా మన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరముందన్నారు. అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.హుస్సేన్ మాట్లాడుతూ, గత నెల 27వ తేదీన రాష్ట్ర కమిటీ సమావేశం ఒంగోలులో జరిగిందని, రాష్ట్ర కమిటీ నిర్ణయాల మేరకు ఈ నెల 16వ తేదీన విద్రోహదినం పాటిస్తున్నట్టు చెప్పారు. అందులో భాగంగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విద్రోహ దినాన్ని నిర్వహించాలని జిల్లా కమిటీ నిర్ణయించిందని తెలిపారు. సభ్యులందరూ హాజరుకావాలని కోరారు. పెన్షనర్స్ డేను డిసెంబర్ 17వ తేదీన మన ప్రాంతంలోని విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం భవనంలో నిర్వహించాలని జిల్లా కమిటీ నిర్ణయించిందని తెలిపారు. సభ్యులందరూ హాజరై పెన్షన్ డేను జయప్రదం చేయాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న పెన్షనర్ల సంఘం నాయకులు

ప్రజలపై భారాలు వేయడం సరికాదు

'ప్రజాపోరు'లో సిపిఎం నేతలు

అనకాపల్లి మార్కెట్‌లో ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-అనకాపల్లి

ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఎం ప్రజాపోరు కార్యక్రమంలో భాగంగా సిపిఎం నాయకులు పట్టణంలోని పలు ప్రాంతాల్లో సోమవారం కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ గంట శ్రీరామ్ మాట్లాడుతూ అధిక ధరలు, నిరుద్యోగం, మహిళలు, పిల్లలు, దళితులపై దౌర్జన్యాలు, జమిలి ఎన్నికలు, విశాఖ ఉక్కు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఇంటింటా ప్రచార కార్యక్రమం చేపట్టినట్టు చెప్పారు. టిడిపి కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచబోమంటూనే ట్రూఅప్ ఛార్జీల పేరుతో రూ.20 వేల కోట్ల భారాన్ని ప్రజలపై వేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ట్రూఅప్ ఛార్జీల పద్ధతిని, స్మార్ట్ మీటర్లు బిగించే ప్రయత్నాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బొప్పే ఉమామహేశ్వరరావు, కాళ్ళ తేలప్రయబాబు, జి.సుభాషిణి, నాయుడు పాల్గొన్నారు.

పరవాడ : పరవాడ జెఎన్ఎన్‌యుఆర్ కాలనీ వద్ద సోమవారం సిపిఎం నాయకులు కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. అధిక ధరలు తగ్గించాలని, విద్యుత్ ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి.మాణిక్యం, రమణమ్మ, పార్వతి, లక్ష్మి, సూర్య కుమారి పాల్గొన్నారు.

దేవరాపల్లి : మండలంలోని గిరిజన గ్రామాల్లో సిపిఎం మండల కార్యదర్శి బిటి.దొర ఆధ్వర్యాన ప్రజాపోరు నిర్వహించారు. విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు ఆపాలని లేదంటే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో రాంబాబు, శంకరావు, ఈశ్వరరావు, సుధాకర్, దుప్పి దాసు, సోముల రమణబాబు, దుప్పి నారాయణ పాల్గొన్నారు.

కె.కోటపాడు : మండలంలోని ఎ.భీమవరం, ఆర్‌వై అగ్రహారం, పొడుగుపాలెం, ఎ.కోడూరు, మేడిచర్ల, సింగన్నదొరపాలెం, కె.కోటపాడు, జోగన్నపాలెం గ్రామాలలో ప్రజాపోరు ప్రచార కార్యక్రమంలో నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఈ.నాయుడు బాబు, వనము సూర్యనారాయణ, నూకేశ్వరరావు. అప్పలనాయుడు, వెంకినాయుడు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : మండల కేంద్రం అచ్యుతాపురంలో సిపిఎం నాయకులు ర్యాలీ నిర్వహించి కాయగూరల మార్కెట్ వద్ద కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ ఆర్.రాము, నాయకులు కె.సోమనాయుడు, చింతకాయల శివాజీ, గొర్లి తరుణ్, కేశవ, బాలాజీ పాల్గొన్నారు.

పెందుర్తి : ప్రజా పోరులో భాగంగా జివిఎంసి 97వ వార్డు పరిధి సప్తగిరినగర్ సచివాలయం వద్ద సిపిఎం నాయకులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.రమణి,

సచివాలయం ముందు ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

కె.అప్పలనాయుడు, మహేష్, అన్నపూర్ణ, మహాలక్ష్మి, ముత్యాలమ్మ , రాజు తదితరులు పాల్గొన్నారు.

తగరపువలస : 'ప్రజా పోరు'లో భాగంగా సిపిఎం భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యాన జివిఎంసి ఒకటో వార్డు పరిధి రాజవీధిలో పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రవ్వ నరసింగరావు, ఎస్.అప్పలనాయుడు, జీరు సత్యారావు, రీసు నరసింగరావు, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

చోడవరం : సిపిఎం ప్రజాపోరు కార్యక్రమం పోస్టర్‌ను సిపిఎం చోడవరం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వివి శ్రీనివాసరావు, చోడవరం మండల నాయకులు ఎస్వీ నాయుడు మాట్లాడుతూ మండలంలో విస్తృతంగా ప్రజాపోరు ప్రచార కార్యక్రమం నిర్వహించి ఈ నెల 14న మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపడుతున్నామని, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గూనూరు వరలక్ష్మి, వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పరవాడలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మహిళలు

దేవరాపల్లి గిరిజన గ్రామాల్లో నినాదాలు చేస్తున్న దృశ్యం

తగరపువలసలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నేతలు

జనసేన నేత రాజును సత్కరిస్తున్న నూతనంగా చేరిన నాయకులు

జనసేనలో చేరిన వైసిపి కార్యకర్తలు

ప్రజాశక్తి-చోడవరం : చోడవరం మండలం సీమునాపల్లి గ్రామానికి చెందిన 15 మంది వైసిపి కార్యకర్తలు సోమవారం జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వైసిపి కార్యకర్తలు తెలుగుచర్ల మహేష్, యల్లపు ప్రశాంత్ ఆధ్వర్యంలో యల్లపు సురేష్, దాడి విష్ణు, దాడి మణికంఠ, శరగడం పవన్, శరగడం జయసూర్య, భీశెట్టి భాను ప్రసాద్, పీలా యువతేజ, గుమ్మాల చిన్న, కోట రాజేష్, లంక పురుషోత్తం, బొడ్డేడ వంశీ తదితరులు జనసేనలో చేరగా, వారికి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పివిఎస్ఎన్ రాజు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ చోడవరం నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లం రామప్పరావు, చోడవరం మండల అధ్యక్షులు గూనూరు మూలునాయుడు, పట్టణ అధ్యక్షులు కర్రి రమేష్, నరవ సరోజిని, నాయకులు మంగా శ్రీను, కొప్పు సన్యాసినాయుడు పాల్గొన్నారు.

అన్ని రైళ్లకు అనకాపల్లిలో హాల్ట్ కల్పించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి రైల్వే స్టేషన్ మీదుగా వెళ్లే అన్ని ట్రైన్లను అనకాపల్లి స్టేషన్‌లో నిలుపుదల చేసేలా ఎంపీ సీఎం రమేష్ చర్యలు తీసుకోవాలని అనకాపల్లి మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ విల్లూరి పైడారావు విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రమైన అనకాపల్లిలో రైల్వే స్టేషన్‌లో సుమారు 20 ట్రైన్ల వరకు ఆగకపోవడం వలన అనకాపల్లి జిల్లా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ ట్రైన్లన్నీ అనకాపల్లిలో అగేవిధంగా కృషి చేయాలని కోరారు.

పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతంలో రెండు సెట్లు చొప్పున ఇంటి స్థలాలు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు 18న సచివాలయంలో అర్జీల కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలను సిపిఐ కార్యాలయంలో సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు కేఎస్ సన్యాసిరావు, వైఎన్ భద్రం, చెల్లూరి నాగరాజు, పోతురాజు, నరాలసెట్టి సత్యనారాయణ, కొరిబిల్లి శంకర్రావు, చిన్ని, సూరిబాబు పాల్గొన్నారు.

నకిలీ విలేకరుల ఆగడాలను అరికట్టాలని వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి : సోషల్ మీడియా పేరుతో హల్ చల్ చేస్తున్న నకిలీ విలేకరుల ఆగడాలకు అడ్డుకట్టవేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రతినిధులు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాకు సోమవారం ఎస్పీ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బి.వెంకటేష్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా పరిధిలో నకిలీ విలేకరుల హవా ఎక్కువగా ఉందని, బైకులపై, కార్లపై ప్రెస్ స్టిక్కర్స్ పెట్టుకుని చలామణి అవుతున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సదరు రిపోర్టర్ అక్రిడిటేషన్ కార్డు లేదా పత్రికల యాజమాన్యాలు ఇచ్చిన గుర్తింపు కార్డు లేకపోతే సదరు వాహనాన్ని సీజ్ చేసి కేసులు నమోదు చేయాలని కోరారు. అధికారిక కార్యక్రమాలకు సోషల్ మీడియా ప్రతినిధులు హాజరు అవుతున్నారని, ఈ కారణంగా నిజమైన జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని, అటువంటి కార్యక్రమాలకు చెక్ పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు భాషా, జూమ్ శేఖర్, నాగ, నటరాజ్, నాగు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర విద్యార్థుల సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-చోడవరం : ఉత్తరాంధ్ర కరువు, వలసలు-విద్య, ఉపాధిరంగ సమస్యలు-కర్తవ్యాలు అనే అంశంపై ఈనెల 15వ తేదీన విజయనగరంలో జరుగు ఉత్తరాంధ్ర విద్యార్థుల సదస్సు వాల్ పోస్టర్‌ను పిడిఎస్‌ఒ నాయకులు సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌ఓ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ భాస్కర్ మాట్లాడుతూ ఈ సదస్సులో విద్యార్థులు, యువకులు, మేధావులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ప్రత్యేక దత్తత సంస్థ ప్రారంభం

ప్రజాశక్తి-అనకాపల్లి

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం ఏర్పాటు చేసిన ప్రత్యేక దత్తత సంస్థను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రత్యేక దత్తత సంస్థలో 0 నుండి 6 సంవత్సరాల వయస్సు మధ్య గలిగిన (తల్లి దండ్రులు కోల్పోయిన పిల్లలు, వదిలి వేయబడిన పిల్లలు, తల్లి దండ్రులు బిడ్డను పెంచుకోలేక సంస్థకు అప్పగించిన పిల్లలు) పిల్లల కోసం ఈ సంస్థ 24 గంటలు పనిచేస్తుందని చెప్పారు. ఈ సంస్థలో మేనేజర్, సామాజిక కార్యకర్త, ఏఎన్ఎమ్, ఆయాలు, చౌకీదార్ సిబ్బందిగా పనిచేస్తారని పేర్కొన్నారు. ఈ కేంద్రం దత్తత వనరుల సంస్థ ద్వారా పిల్లలు లేని వారు దత్తత కొరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ, సాధికారిత అధికారి కె.ఆనంతలక్ష్మి, అనకాపల్లి శిశు అభివృద్ధి పథక అధికారిణి ప్రభావతి, నోడల్ ఆఫీసర్ ఎల్.సుజాత, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎమ్.రమేష్ పాల్గొన్నారు.

స.హ. చట్టం పౌరులకు వరం

ప్రజాశక్తి-అనకాపల్లి : సమాచార హక్కు చట్టం పౌరులకు ఇచ్చిన ఒక వరం వంటిదని ఎంపిపి గొర్లి సూరిబాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం సమాచార హక్కు చట్టం 2005 పై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఈ చట్టంపై అవగాహన చేసుకోవాలన్నారు. మండల వ్యవసాయ అధికారి పి రంగాచారి ఈ చట్టంలోని సెక్షన్స్ చట్టం పరిధిలో ప్రభుత్వ అధికారులు పౌరుడు అడిగిన సమాచారాన్ని ఏ విధంగా ఇవ్వాలి, విధి విధానాలు సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నరసింహారావు, పంచాయతీ రూరల్ డెవలప్మెంట్ అధికారి రవిప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

అభిజిత్ కార్మికుల సమస్యలపై

ఎమ్మెల్యేతో జరిపిన చర్చలను అమలు చేయాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు

ప్రజాశక్తి-అచ్యుతాపురం

అభిజిత్ పరిశ్రమ కార్మికుల సమస్యపై ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌తో పరిశ్రమ యాజమాన్యం, లేబర్ కాంట్రాక్టర్లు జరిపిన చర్చల్లో అంగీకరించిన అంశాలను అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. అభిజిత్ పరిశ్రమ ఆవరణలో కొనసాగుతున్న కార్మికుల ఆందోళన శిబిరాన్ని సోమవారం కోటేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట ప్రకారం కార్మికులకు ఇవ్వవలసిన వేతనాలు, బోనస్ వెంటనే చెల్లించాలని కోరారు. ఎమ్మెల్యేకు ఇచ్చిన మాట ప్రకారం పరిశ్రమను వెంటనే తెరిపించాలన్నారు. ఎమ్మెల్యేతో చర్చల్లో ఒక మాట, రెండో రోజునే మాట మార్చి మరో విధంగా అభిజిత్ యాజమాన్యం ప్రవర్తించడం దుర్మార్గమన్నారు. అలాంటప్పుడు ఎమ్మెల్యే వద్ద ఎందుకు అంగీకరించారని ఆయన ప్రశ్నించారు. అక్రమ లే ఆఫ్‌ను వెంటనే ఎత్తివేయాలని, ఉపాధి కోల్పోయిన 1000 మంది కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రాము

ఎంపిడిఒకు ఫిర్యాదు అందిస్తున్న నాగేశ్వరరావు

జనన, మరణ వివరాలు నమోదు కాకపోవడంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మండలంలో గల రాజాం పంచాయతీ రికార్డుల్లో గత ఆరు నెలలుగా జనన, మరణ వివరాలను నమోదు చేయలేదని వార్డు సభ్యులు, సామాజిక కార్యకర్త ఆకులు నాగేశ్వరరావు సోమవారం స్థానిక ఎంపీడీవో విజయలక్ష్మికి ఫిర్యాదు చేశారు. రికార్డులు సక్రమంగా నిర్వహణ లేకపోవడంతో ప్రజల ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

ఉపాధి హామీ పనులు తాత్కాలికంగా ఆపాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి : దేవరాపల్లి మండలంలో ముమ్మరంగా ఖరీఫ్ వరి కోతలు మొదలయ్యాయని, ఈ సమయంలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తే కూలీలు దొరకక అన్నదాతలు అవస్థలు పడాల్సి వస్తుందని ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మీ, జెడ్పిటిసి కర్రి సత్యం సోమవారం ఎంపీడీవో ఎం.వి.సువర్ణ రాజుకు విన్నవించారు. ఉపాధి హామీ పనులు రెండు మూడు వారాలు ఆపాలని కోరారు. ఉపాధి పనులు ఆపకపోతే కూలీలు దొరకరని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారని ఆయన దృష్టికి తీసుకొచ్చారు.

శ్మశాన వాటిక ఆక్రమణపై ఫిర్యాదు

ప్రజాశక్తి- పరవాడ : పరవాడ మండలం చీపురుపల్లి వెస్ట్ సర్వే నెంబర్ 398-15లో శ్మశానవాటిక భూమి 34సెంట్లు ఆక్రమణకు గురైందని స్థానిక వైస్సార్సీపీ నాయకులు మాసవరపు అప్పారావు మండల తహసీల్దార్‌కి సోమవారం ఫిర్యాదు చేశారు. వెంటనే తహసీల్దార్ స్పందించి ఆక్రమణకు గురైన 34 సెంట్లు స్వాధీనం చెసుకొని శ్మశానవాటికను స్థానిలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. కార్యక్రమంలో చీపురుపల్లి వెస్ట్ విఆర్ఓ హేమలత, సర్వేయర్ అనిల్, విఆర్ఎలు పాల్గొన్నారు.

సాంబమూర్తి స్వామిని దర్శించుకున్న సతీష్‌కుమార్

ప్రజాశక్తి-మునగపాక : ఉత్తరాంధ్రలో ప్రసిద్ధిగాంచిన స్థానిక సాంబమూర్తి స్వామి శూలాల మహోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జనసేన పార్టీ ఉత్తరాంధ్ర ముఖ్య ప్రతినిధి సుందరపు సతీష్ కుమార్ సాంబమూర్తి స్వామిని (శివాలయం) దర్శించుకున్నారు. చైర్మన్ బూడిద శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సాదరంగా ఆహ్వానించి శాలువులతో సత్కరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు దొడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరశురాం, సూరిశెట్టి అప్పలనాయుడు, వేగి కృష్ణ, కారుకొండ కాశీ పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా బోయిన

ప్రజాశక్తి-అనకాపల్లి : జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా బోయిన భానుమూర్తి యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు శ్రీశైలంలో జరిగిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళ రావు చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా భానుమూర్తి యాదవ్ మాట్లాడుతూ బీసీల అభివద్ధికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యకి, రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావుకి ధన్యావాదాలు తెలియజేశారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయండి

ప్రజాశక్తి -అనకాపల్లి : డిఎస్‌పిగా బాధ్యతలు చేపట్టిన శ్రావణిని ప్రజా సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు డాక్టర్ చిన్నియాదవ్, ప్రధాన కార్యదర్శి ఆళ్ల ప్రవీణ్ కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షులు సూదకొండ మణిక్యాలరావు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక చర్యలకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బొడ్డు సోమరాజు, వాసుపల్లి తాతయ్యలు, బొబ్బిలి గోవిందరాజులు, ముగడ అప్పారావు, కొల్లి సత్యారావు పాల్గొన్నారు.

ల్యాండ్ పూలింగ్‌కు భూములిచ్చేది లేదు

ప్రజాశక్తి-అనకాపల్లి

ల్యాండ్ పూలింగ్‌కు భూములు ఇచ్చేది లేదని అనకాపల్లి మండలం వేటజంగాల పాలెం, పాపయ్యపాలెం గ్రామాల రైతులు స్పష్టం చేశారు. ఈ మేరకు ల్యాండ్ పూలింగ్‌కు భూములు ఇవ్వబోమని ప్రభుత్వానికి తెలియజేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండలం కన్వీనర్ గంటా శ్రీరామ్ మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లాలో ల్యాండ్ పూలింగ్ పేరుతో 10 మండలాల పరిధిలో 54 గ్రామాల్లో 6116.50 ఎకరాలను ప్రభుత్వం భూసేకరణ చేపట్టిందని, కొన్ని చోట్ల రైతులు భూములు ఇవ్వడానికి నిరాకరించినా యంత్రాలు పెట్టి భూముల్లో ఉన్న పంటలు నాశనం చేశారని గుర్తు చేశారు. దీంతో బాధిత రైతులు హైకోర్టుకు వెళ్లగా బలవంతంగా ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు సేకరించవద్దని, ఎవరైనా స్వచ్ఛందంగా ఇస్తే వారివి మాత్రమే తీసుకోవాలని హైకోర్టు 2022 మార్చి 11న తీర్పు ఇచ్చిందని చెప్పారు. అయినా కూడా ఉడా, రెవెన్యూ అధికారులు భూములను బలవంతంగా తీసుకుంటామని చెప్పడం హైకోర్టు తీర్పును ఉల్లంఘించినట్లు అవుతుందన్నారు. ఎన్నో ఏళ్ల నుండి ఈ భూములనే నమ్ముకొని జీవిస్తున్న రైతులు ఆ భూములను ఇవ్వమని గతంలో కూడా అధికారులకు తెలియజేసినట్లు తెలిపారు. రైతుసంఘం జిల్లా కోశాధికారి గండి నాయినబాబు మాట్లాడుతూ ఈభూముల్లో జీడి, మామిడి, ఇతర పంటల ద్వారా సంవత్సరానికి రూ.20వేల నుంచి సుమారు రూ.2లక్షల వరకు ఫలసాయం పొందుతూ జీవిస్తున్నారని, అలాంటి భూములను బలవంతంగా తీసుకోవాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.ఉమామహేశ్వరరావు, కే తేలయ్యబాబు, గోవిందు, జి.సుభాషిణి, బాధిత రైతులు పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యాన తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బాధిత రైతులు

అనధికార బార్ అండ్ రెస్టారెంట్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-పరవాడ

మండలంలోని గ్రేటర్ విశాఖ 79వ వార్డు దేశపాత్రునిపాలెం గ్రామంలో అనధికార బార్ అండ్ రెస్టారెంట్ నడుపుతున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలని సోమవారం అనకాపల్లి కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌కు దేశభద్రపాలెం మాజీ ఉపసర్పంచ్ వంజరావు వెంకటరమణ ఫిర్యాదు చేశారు. అనధికార బార్ అండ్ రెస్టారెంట్ వల్ల ప్రశాంతమైన వాతావరణంగా ఉన్న గ్రామం నేరాలు నిలయంగా మారడం జరుగుతుందని పేర్కొన్నారు. 5 వేలు జనాభా కలిగిన గ్రామంలో ఇప్పటికే రెండు వైన్ షాపులు ఉండగా, బార్ అండ్ రెస్టారెంట్ కూడా నడుతున్నారని పేర్కొన్నారు. గ్రామంలో రెండు ప్రభుత్వ మద్యం షాపులు పెట్టేటప్పుడు తాము వ్యతిరేకించామని, అయితే అది ప్రభుత్వ విధానమని ఎక్సైజ్ శాఖవారు చెబుతూ వాటి వలన గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారని గుర్తు చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో మరో రెస్టారెంట్ అండ్ బార్ రావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. దీనిపై పలు దఫాలు బార్ అండ్ రెస్టారెంట్ యజమాన్యంతో మాట్లాడినా పొంతన లేని సమాధానం చెబుతున్నారని, బెదిరింపులకు పూనుకుంటున్నారని తెలిపారు. బార్ అండ్ రెస్టారెంట్ ఉన్న ప్రాంతంలో ఆర్టీసీ రిక్వెస్ట్ బస్టాప్, ప్రార్ధనా మందిరం ఉన్నాయని, పాఠశాలలకు వెళ్లే పిల్లలకు ఇబ్బందిగా ఉందని, తక్షణమే ఈ బార్ అండ్ రెస్టారెంట్‌పై చర్యలు తీసుకోవాలని రమణ కోరారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్ తదితరులు

14 నుంచి కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

ప్రజాశక్తి-అనకాపల్లి

ఈనెల 14 నుంచి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం అందరికీ క్యాన్సర్ పరీక్షలు పోస్టర్‌ను జెసి ఎం.జాహ్నవి, డిఎం అండ్ హెచ్ఓ బాలాజీ, సంక్రమిత వ్యాధుల విభాగం అధికారి డాక్టర్ జె ప్రశాంతితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు జిల్లా సంక్రమిత వ్యాధుల విభాగం ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు, పీహెచ్ఓలు ఇంటింటి సర్వే చేయడం, ఓరల్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పారు.

స్కేటింగ్‌లో లాస్యత్‌కు బంగారు పతకాలు

ప్రజాశక్తి-అనకాపల్లి

కాకినాడలో ఈ నెల 6 నుండి 10 వరకు జరిగిన ఎపి రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ 36వ ఇంటర్ డిస్ట్రిక్ట్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ 2024లో అనకాపల్లి వీల్స్ ఆఫ్ ఫైర్ స్కేటింగ్ క్లబ్‌కు చెందిన వీరమాచనేని శ్రీసూర్య లాస్యత్ అండర్ 7 విభాగంలో రెండు గోల్డ్ మెడలు సాధించాడు. ఉత్తమ ప్రతిభ సాధించిన సూర్య నేషనల్ విభాగంలో డిసెంబర్ 5 నుండి 9 వరకు మైసూర్‌లో జరిగే పోటీలకు హాజరు కానున్నాడు. ప్రస్తుతం సూర్య అనకాపల్లిలోని శ్రీచైతన్య స్కూల్లో రెండవ తరగతి చదువుతున్నాడు.

'సంస్కృతి'లో నృత్య మందిరం ప్రారంభం

ప్రజాశక్తి-పరవాడ

మండలంలోని సంస్కృతి గ్లోబల్ స్కూల్‌లో నృత్య విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన ఆధునాతన నృత్య మందిరాన్ని ప్రముఖ నృత్య దర్శకులు హేమసాయి సోమవారం ప్రారభించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ పి.ఉదయ నాగశ్రీ మాట్లాడుతూ కళాత్మకమైన నృత్యం వ్యక్తిని పరిపూర్ణడిగా చేయడానికి దోహద పడుతుందని చెప్పారు. ప్రిన్సిపాల్ ఎన్.సీతాలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో తమ ప్రతిభను ప్రదర్శించడానికి అవకాశం కల్పించినందుకు పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల చైర్మన్ పి.సూర్య నారాయణ రెడ్డి పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. నృత్యదర్శకులు హేమసాయి, జ్యోతిర్మయిలకు దుశ్శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రామలక్ష్మి, ఉపాధ్యాయులు పూజింత, లీలా పాల్గొన్నారు.

అర్జీలు రీ ఓపెన్ కాకుండా పరిష్కరించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన అర్జీలను రీ ఓపెన్ కాకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. ప్రతి అర్జీని అవగాహన చేసుకోవడం, సంబంధిత శాఖ పరిధిలోనిది కాకపోతే అందుకు గల కారణాలను వివరించడం, తదుపరి కార్యాచరణపై అర్జీదారునికి అవగాహన కల్పించడం వంటి పంచ సూత్రాలను పాటించాలని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టరు విజయ క్రిష్ణన్, జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, డిఆర్ఒ బి.దయానిధి, హౌసింగు ప్రోజెక్టు డైరెక్టరు శ్రీనివాసరావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో 40 ఫిర్యాదులు

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 40 ఫిర్యాదులొచ్చాయి. వాటిలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితరాలు ఉన్నాయి. వాటిని ఎస్పీ తుహిన్ సిన్హా, అదనపు ఎస్పీ ఎల్.మోహన్‌రావు స్వీకరించి, ముఖాముఖి మాట్లాడారు. చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై వెంకన్న పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్‌పి తుహిన్ సిన్హా

భవన నిర్మాణ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి- అనకాపల్లి : ఇసుక ఉచితమంటూనే రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలసీ మేరకు ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించడం ప్రజలను మోసగించడమేనని ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ విమర్శించారు. సంఘం ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఆర్‌డివో కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఏవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ ధర్నాకు ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు వైఎన్.భద్రం, జిల్లా కార్యదర్శి ఆర్ దొర బాబు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.సన్యాసి రావు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు బలిరెడ్డి సూరి అప్పారావు, కోన నూకరాజు, రామారావు సుబ్రహ్మణ్యం, ఎన్. కొండలరావు, సిహెచ్ అప్పలరాజు, సత్యనారాయణ, చిరంజీవి, చిలుక బాబు, అప్పారావు, గణేష్, పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో డిసెంబర్ ఒకటవ తేదీన కూర్మన్నపాలెం జంక్షన్ వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ అనకాపల్లి ఇన్చార్జ్ సూదికొండ మాణిక్యాలరావు కోరారు. అనకాపల్లి నెహ్రూ చౌక్ జంక్షన్ వద్ద అనకాపల్లి ప్రజా సంఘాల నేతలతో కలిసి మహాధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాణిక్యాలరావు మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్‌లతో బహుజనులు అభివృద్ధి చెందారని, దీనిని ఓర్వలేక మనువాద బిజెపి ప్రభుత్వం బహుజనుల రిజర్వేషన్ తొలగించేందుకు, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసే కుట్రలు చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ చిన్నియాదవ్, ఆళ్ళ ప్రవీణ్ కుమార్, బండి అప్పారావు, బొడ్డు సోమరాజు, ఆడారి బుచ్చిరాము, బొబ్బిలి గోవిందరాజు, ముగడ అప్పారావు, సాయిబాబా పాల్గొన్నారు.

ఉపాధి పనుల గుర్తింపునకు గ్రామసభ

ప్రజాశక్తి - రావికమతం : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ దాసరి సూర్యకుమారి వరహాలు కోరారు. సోమవారం కవగుంట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన ఉపాధి గ్రామసభలో మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకంలో కూలీలకు పనికల్పనతోపాటు గ్రామాభివృద్ధికి, రైతాంగానికి అవసరమైన వ్యక్తిగత పనులు కూడా చేసుకోవచ్చున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా చెరువులు, మట్టి రోడ్లు, ఫీల్డ్ చానల్స్, ఫారం పాండ్స్, సోక్ పిట్స్ ,ఇంకుడు గుంతలు, సిసి డ్రైన్, సీసీ రోడ్స్, కల్వర్టులు, చెక్ డాం పూడికతీతలు, పండ్ల, జీడి మామిడి పెంపకం వంటి పనులను ఉపాధి హామీ పథకం ద్వారా చేసుకోవచ్చున్నారు. ఈ ఏడాది కవగుంట పంచాయతీలో ఎక్కువ పనులను గుర్తించి, కూలీలకు ఎక్కువ పని కల్పించాలని కోరారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె..రాజబాబు, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ డి. కొండాజీ, టిడిపి నాయకులు పి. శ్రీను, వార్డ్ మెంబర్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

మాట్లాడుతున్న తహశీల్దార్ తిరుమలబాబు

ప్రజాశక్తి -కోటవురట్ల: ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాల అమలుతో పాటు, వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించరాదని తహశీల్దార్ తిరుమల బాబు సూచించారు. సోమవారం రెవెన్యూ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, ప్రధానంగా గతంలో వైసిపి ప్రభుత్వం లో మంజూరైన కాలనీ లేఅవుట్లు, లబ్ధిదారుల వివరాలు, లబ్ధి పొందుతున్న వారి వివరాలు, సమగ్ర సమాచారం సేకరించాలని సూచించారు. సమగ్ర భూరీ సర్వేలో తలెత్తిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజా సమస్యల ఫిర్యాదులు పరిష్కారానికి సిబ్బందితో ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా పరిష్కారం లేదా పూర్తి నివేదిక సిద్ధం చేయాలన్నారు. సాగునీటి ఎన్నికల ఓటర్ల జాబితాలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇటీవల నిర్వహించిన రెవెన్యూ గ్రామసభల్లో 806 అర్జీలు రైతుల నుంచి వచ్చాయన్నారు. సాగునీటి ఎన్నికలకు సర్వం సిద్ధం చేస్తున్న తెలిపారు కార్యక్రమంలో డిటి రమేష్, హౌసింగ్ ఏఇఇ వరప్రసాద రావు, మండల సర్వేయర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆయుష్ ఆసుపత్రికి మంచి రోజులు

- భవనం తుదిమెరుగులు, సౌకర్యాలకు రూ.9 లక్షలు మంజూరు
- అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవతో నిధులు

నిరుపయోగంగా ఉన్న ఆయుష్ ఆసుపత్రి భవనం

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : పట్టణంలోని ఆయుష్ ఆసుపత్రికి మంచిరోజులు వచ్చాయి, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2017లో మంజూరై, భవన నిర్మాణం పూర్తిచేసినప్పటికీ, తుది మెరుగులు, సౌకర్యాలు కల్పించకపోవడంతో వినియోగంలోకి రాలేదు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ పాలనతో దీని దుస్థితిని పట్టించుకునే దిక్కు లేకపోవడంతో నిరుపయోగంగా మారింది. ఈ నేపథ్యంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయుష్ ఆసుపత్రిని అభివృద్ధి చేసి, మెరుగైన సౌకర్యాల కల్పనకు అసెంబ్లీ స్పీకర్, స్థానిక ఎమ్మెల్యే అయ్యన్నపాత్రుడు దృష్టి పెట్టారు. గత నెలలో ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, కలెక్టర్ విజయకృష్ణన్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆ సమావేశ అనంతరం కలెక్టర్ విజయకృష్ణన్‌తో కలిసి ఆయుష్ ఆసుపత్రిని సందర్శించిన అయ్యన్నపాత్రుడు పెండింగ్ పనులు పూర్తి చేయాల్సిన అవసరాన్ని గుర్తించారు. ఈ క్రమంలో ఆయుష్ హాస్పటల్‌లో తుది మెరుగులు, పునరుద్ధరణ పనుల కోసం కలెక్టర్ విజయకృష్ణన్‌కు సూచనలు చేశారు. ఈ సూచనల మేరకు ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ విభాగం ద్వారా ఆయుష్ ఆసుపత్రిని వినియోగంలోకి తెచ్చేందుకు అవసరమైన పనులు చేపట్టేందుకు రూ.9 లక్షల నిధులు మంజూరు చేసినట్లు అధికారిక వర్గాలు తెలిపారు. ఆయుష్ ఆసుపత్రి అభివృద్ధి అయన్నపాత్రుడు చొరవతో జిల్లా కలెక్టర్ నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తమౌతోంది.

రెవెన్యూ గ్రామసభల్లో భూసమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి-గొలుగొండ : సమగ్ర రీ సర్వే రెవెన్యూ గ్రామసభల ద్వారా భూసమస్యలు పరిష్కారం అవుతాయని గొలుగొండ తహశీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండలంలోని పొగచెట్లపాలెం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ పొగచెట్లపాలెం రెవెన్యూలో రీసర్వే అనంతరం రైతుల భూవిస్తీర్ణంలో తేడాలుంటే దరఖాస్తు చేయాలని, దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి సమస్యను నిబంధన మేరకు పరిష్కరిస్తామన్నారు.కార్యక్రమంలో రీ సర్వే డిటి జి.కొండబాబు, సాలిక మలవరం మాజీ సర్పంచ్ కొల్లన కొండలరావు, టిడిపి సీనియర్ నాయకులు పివి యస్.మల్లేశ్వరరావు, వీఆర్ఓ గోవర్ధన్, సర్వేయర్ కిరణ్ మైఖేల్, జూనియర్ అసిస్టెంట్ డి సందీప్,, రైతులు పాల్గొన్నారు.

గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి

బుచ్చయ్యపేట : రైతుల తమకు భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ ఎం.లక్ష్మి అన్నారు. మండలంలో గల పోలేపల్లి గ్రామంలో సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రైతుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సీతా బుజ్జి, ఎంపిటీసీ సీత సన్యాసినాయుడు, సీతా గణేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

'ఉల్లాస్'తో నిరక్షరాస్యత నిర్మూలన

ప్రజాశక్తి-గొలుగొండ : ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావడమే ఉల్లాస్ లక్ష్యమని ఎంపిడిఒ మేరీరోజ్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉల్లాస్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ స్వయంసహాయక సభ్యుల్లో చదువుతున్న వారిని గుర్తించి విద్యావలంటీర్లుగా నియమిస్తామన్నారు. వారితో చదువురాని వారికి అక్షరాలు నేర్పించి విద్యావంతులు చేస్తామన్నారు. అనంతరం ఉల్లాస్ పథక లక్ష్యం, ప్రాథమిక అక్షరాస్యత వంటి విషయాలపై అవగాహన కల్పించారు. వెలుగు ఏపిఎం కరుణనిధి, ఇఓపిఆర్‌డి శ్రీనివాస్, ఎఒ సత్యనారాయణ పాల్గొన్నారు.

మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన

గొలుగొండలో మాట్లాడుతున్న ఎస్ఐ

ప్రజాశక్తి- గొలుగొండ : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కృష్ణదేవిపేట ఎస్ఐ వై.తారకేశ్వరరావు అన్నారు. సోమవారం సంకల్పం కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు.మత్తు పదార్థాలు వాడకం వల్ల కలిగే నష్టాలు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.శ్రీహరి, అదనపు ప్రిన్సిపాల్ రుత్తల గంగరాజు పాల్గొన్నారు. గొలుగొండ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో గొలుగొండ ఎస్ఐ రామారావు పాల్గొని సంకల్పంపై అవగాహన కల్పించారు. అనంతరం వీడియోలు ప్రదర్శించారు.

నర్సీపట్నం టౌన్ : యువత, విద్యార్థులు మాదకద్రవ్యాల మత్తుకు బానిసలై బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని డిఎస్‌పి మోహనరావు సూచించారు స్థానిక ఒకేషనల్, మదర్ థెరీసా, గాయత్రి డిఎంకె కాలేజీలలో విద్యార్థులతో సంకల్పం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ సిఐ గోవిందరావు, నర్సీపట్నం టౌన్ ఎస్ఐలు ఉమామహేశ్వరరావు, శేఖర్ పాల్గొన్నారు.

రోలుగుంట : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కొత్తకోట సిఐ కోటేశ్వరరావు అన్నారు. సోమవారం సంకల్పం కార్యక్రమంలో భాగంగా రోలుగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి,చదువుపై దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐరామకృష్ణారావు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

పరవాడ: విద్యార్థులకు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పరవాడ డిఎస్‌పి సత్యనారాయణ, సిఐ చంద్రశేఖర్ హితవుపలికారు. గొన్న కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై సోమవారం సదస్సులో మాట్లాడుతూ మాదకద్రవ్యాల సేకరణ, స్వీకరణ నేరమన్నారు. మాదక ద్రవ్యాలు స్వీకరణ వల్ల నరాలు–మానసిక రుగ్మతలు, హృదయ సంబంధిత వ్యాధులు సంభవిస్తాయన్నారు. కార్యక్రమంలో గొన్న కళాశాల సెక్రెటరీ గొన్న హేమచంద్‌నాయుడు పాల్గొన్నారు.

కశింకోట : సంకల్పం కార్యక్రమంలో భాగంగా కసింకోట ఆర్ఈసీఎస్ రాజీవ్ గాంధీ పాలిటెక్నిక్ కళాశాలలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సిఐ అల్లు స్వామినాయుడు, ఎస్ఐ లక్ష్మణరావు, పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

యలమంచిలి : మున్సిపాలిటీ పరిధి కొక్కిరాపల్లి అంబేద్కర్ గురుకుల జూనియర్ కళాశాల, అయోధ్యపురి ఉషోదయ విద్యాసంస్థలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో 'సంకల్పం' అవగాహన శిబిరాలు నిర్వహించారు. స్థానిక సిఐ ధనుంజయరావు, టౌన్ ఎస్ఐ సావిత్రమ్మ, ఉషోదయ సంస్థల ప్రతినిధి భాస్కర్, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

దేవరాపల్లి : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం 'సంకల్పం' అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక ఇన్‌ఛార్జ్ ఎస్ఐ డి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మాదకద్రవ్యాల మత్తులో పడి బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హితవుపలికారు.

అనకాపల్లి : మండలంలోని రేబాక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం మాదకద్రవ్యాలు, గంజాయిపై సంకల్పం కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులతో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రూరల్ సిఐ అశోక్ కుమార్, ఎస్సై జి రవికుమార్, పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

పలుచోట్ల సిసి రోడ్ల నిర్మాణం

చీడికాడలో సిసి రోడ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న సర్పంచ్

ప్రజాశక్తి - చీడికాడ : మండలంలోని జి కొత్తపల్లి గ్రామంలో కొల్లి వారి కల్లాల రహదారికి ఎట్టకేలకు మోక్షం కలిగింది. కొల్లి వారి కల్లాల వద్ద 40 కుటుంబాలు జీవనం సాగిస్తుండగా, వారికి సరైన రహదారి సదుపాయం లేకపోవడంతో గడచిన మూడు దశాబ్దాలుగా నానాయాతన పడ్డారు. గత ప్రభుత్వం హయాంలో రోడ్డు నిర్మాణం కోసం ఇక్కడి నివాసితులు అనేకసార్లు మొరపెట్టుకున్నా ఎవరూ స్పందించలేదు.

ఇటీవల టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సర్పంచ్ కొల్లి సూరి నాయుడు చొరవతో మొదటి విడతగా రూ.20 లక్షలు మంజూరు కాగా, కొల్లి వారి కల్లాలకు పది అడుగుల వెడల్పుతో 310 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణాన్ని సోమవారం ప్రారంభించారు. మండల పర్యవేక్షణ అధికారి పరదేశి నాయుడు, సహాయక అధికారి గోపి, సర్పంచ్ కొల్లి సూర్యనాయుడు, ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొల్లి పైడిమ నాయుడు ,దొగ్గ బలరాం, స్థానికులు పాల్గొన్నారు

ఎస్ రాయవరం : మండలంలోని మేజర్ పంచాయితీ తిమ్మాపురం శివారు కోనవానిపాలెం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం ప్రారంభించినట్లు టిడిపి జిల్లా కార్యవర్గ సభ్యుడు కోన అప్పలరాజు తెలిపారు. సోమవారం గ్రామంలోని జోగ వెంకన్న ఇంటి నుండి శ్మశానం వరకు రూ.4.50లక్షలతో 145 మీటర్లు పొడవైన సిమెంటు రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. సిమెంట్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర హోంశాఖమంత్రి వంగలపూడి అనిత చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మాజీ సర్పంచ్ వంగలపూడి గోవిందరావు, నాయకులు, మామిడి నాగరాజు, సేనాపతి బాబూరావు మాష్టారు, కోన దుర్గాప్రసాద్, దారబోయిన సత్యన్నారాయణ గ్రామస్తులు పాల్గొన్నారు.

అక్రమ నీటి అమ్మకాలపై ఫిర్యాదు

ప్రజాశక్తి -నక్కపల్లి : మండలంలోని ఎన్. నర్సాపురం గ్రామానికి చెందిన గట్టెం గణేష్ చేస్తున్న అక్రమనీటి అమ్మకాలు అరికట్టాలని కోరుతూ అనకాపల్లి జిల్లా కలెక్టరేటు స్పందనలో ఫిర్యాదు చేసినట్టు గ్రామపంచాయతీ సర్పంచ్ భర్త పల్లా చిన్నబ్బాయి తెలిపారు. హెటిరో డ్రగ్స్ మందుల కంపెనీ ఉద్యోగులు ఉంటున్న హాస్టల్‌కు 2016 నుంచి నుండి అండర్ గ్రౌండ్ పైపులైన్ ద్వారా తాగునీటిని సరఫరా చేస్తూ, అక్రమంగా నీటి అమ్మకాలు చేపడుతున్నారన్నారు.

జలసిరి పథకం ద్వారా లబ్ధి పొందిన బోరు, ప్రభుత్వ అందిస్తున్న ఉచిత విద్యుత్ సరఫరా ద్వారా అక్రమంగా నీటి అమ్మకాలు చేపడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలను వ్యతిరేకంగా అక్రమంగా నీటి అమ్మకాలు చేపట్టి నెలకు లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నారన్నారు. అధికారులు స్పందించి, సమగ్ర విచారణ చేపట్టి, అక్రమంగా నీటి అమ్మకాలు చేపడుతున్న వారిపై తగు చర్యలు చేపట్టాలని కోరారు.

దేవాలయ భూముల్లో అక్రమంగా పంటల సాగు

ప్రజాశక్తి-గొలుగొండ : మండలంలోని లింగంపేట గ్రామంలో నూకాలమ్మ దేవాలయానికి చెందినకొత్త మల్లంపేట రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 36/1 లో 36.5 ఎకరాల భూమి, ఉంది. ఈ దేవాలయ భూమిలో కొందరు వ్యక్తులు అధికారుల అనుమతి లేకుండా భూమికి శిస్తు చెల్లించకుండా అక్రమంగా కంది, పత్తి, టమాటా పంటలు సాగు చేస్తున్నారు. దేవాలయ ఆదాయానికి నష్టం కలిగిస్తున్న ఈ అక్రమ వ్యవహారంపై గ్రామస్తులు దేవాదాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. దేవాదాయ శాఖ అధికారులు ఫిర్యాదుపై స్పందించి విచారణ ప్రారంభించి సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసినట్లుగా ఫిర్యాదుదారులు తెలిపారు.

బాక్సింగ్ పోటీల్లో మౌనికకు స్వర్ణం

స్వర్ణపతకంలో మౌనిక

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : నేషనల్ బాక్సింగ్ పోటీలలో మౌనిక స్వర్ణ పతకం సాధించినట్లు నింజాస్ అకాడమీ కోచ్ అబ్బు తెలిపారు. మహారాష్ట్రలోని బుస్వాల్‌లో ఈనెల 6 నుండి 10 వరకు జరిగిన ఆల్ ఇండియా మహిళల నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్‌లో స్థానిక మున్సిపాలిటీకి చెందిన బొంతు మౌనిక 80కేజీల విభాగం యూత్ కేటగిరిలో గోల్డ్ మెడల్ సాధించిందని తెలిపారు. టీమ్‌తో పాటు ద్రోణాచార్య అవార్డు గ్రహీత డాక్టర్ ఐ. వెంకటేశ్వరరావు వెళ్లినట్లు శాప్ కోచ్ అబ్బు తెలిపారు.బాక్సింగ్‌లో మౌనిక బంగారుపతకం సాధించడంపై నింజాస్‌అకాడమీ డైరెక్టర్లు, బాక్సర్లు, ఆమె తల్లిదండ్రులు ఆర్మీ బాక్సింగ్ కోచ్ సన్యాసిరావు, సీనియర్ కోచ్ శేఖర్, వతక విజేత మౌనికను అభినందించారు.

చిత్రలేఖనంతో సృజనాత్మకత

ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులతో మురళీకృష్ణ

ప్రజాశక్తి-కోటవురట్ల : చిత్రలేఖనం మనిషి జీవితంలో సృజనాత్మకతను పెంపొందిస్తుందని నర్సీపట్నం లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ మురళీకృష్ణ అన్నారు . సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల పాఠశాల, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు ప్రతి ఏటా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పోటీల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, పోటీతత్వం వస్తుందన్నారు. కార్యక్రమంలో సబ్ ట్రెజరీ ఆఫీసర్ రామారావు, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి-కోటవురట్ల : మండలంలో బీకేపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి నాలుగవ వార్షికోత్సవాన్ని స్థానిక సర్పంచ్ లింగన్న నాయుడు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు అన్నదానం కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు, మండల టిడిపి అధ్యక్షులు జానకి శ్రీను, నాయకులు జనార్ధన్, పలువురు ఎంపిటిసి సభ్యులు సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.

ఉపమాకలో అన్నసమారాధన

అన్నసమారాధనలో పాల్గొన్న భక్తులు

ప్రజాశక్తి- నక్కపల్లి : మండలంలోని ఉపమాక శివాలయం వద్ద కార్తీక మాసం రెండవ సోమవారం పురస్కరించుకుని దాతల సహకారంతో భారీ అన్నసమారాధన నిర్వహించారు. ముందుగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పరమేశ్వరుని దర్శించుకున్నారు. అర్చకులు మహేష్, సంతోష్ భక్తుల గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. ఉపమాక వెంకన్న ఆలయ మాజీ ఛైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు.కార్యక్రమంలో పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఉద్యోగోన్నతి ర్యాంకుల జాబితా

◆ యునైటెడ్ గ్రామ, వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీల అసోసియేషన్ (సిఐటియు) గౌరవాధ్యక్షురాలు పి.మణి డిమాండ్

వినతిపత్రాన్ని చూపుతున్న యూనియన్ నేతలు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : గ్రామ,వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీల ఉద్యోగోన్నతి ర్యాంకు పట్టికను పారదర్శకంగా రూపొందించాలని ఎపి యునైటెడ్ గ్రామ వార్డు హెల్త్ సెక్రటరీస్ వెల్ఫేర్ అసోసియేషన్ (సిఐటియు) గౌరవాధ్యక్షురాలు పి.మణి డిమాండ్ చేశారు. సోమవారం యూనియన్ తరపున ప్రజా పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, గ్రామ,వార్డు హెల్త్ సెక్రటరీ ప్రమోషన్లకు ఈ నెల 6 న విశాఖ డిఎంఅండ్‌హెచ్‌ఒ ప్రకటించిన జిల్లా ప్రొవిజినల్ సీనియారిటీ జాబితాలో అనేక అవకతవకలున్నాయన్నారు. ఈ జాబితాలో అభ్యర్థుల మార్కులు, వెయిటేజీ, బోనస్ మార్కులు, మొత్తం మార్కులు చూపించలేదని, దీనితో హెల్త్ సెక్రటరీలు తీవ్ర ఆందోళన ఉందన్నారు.

శ్రీకాకుళం జిల్లాలో మార్కులు, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకొని పూర్తి పారదర్శకంగా సీనియారిటీ జాబితా వెల్లడించారన్నారు. విశాఖ డిఎంహెచ్ఒ ప్రకటించిన లోప భూయిష్టమైన జాబితాను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. అలాగే జిఒ 124 ప్రకారం హెల్త్ సెక్రటరీస్‌కు హెల్త్ డిపార్ట్మెంట్ పని మాత్రమే చెప్పాలని, ఇతర పనులు చెప్పవద్దని కోరారు. ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని, 35 సెలవులు వర్తింప చెయ్యాలని, ప్రసూతి సెలవులు దరఖాస్తు పెట్టుకున్న రోజు నుండి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు జి.కల్యాణి, జగదీశ్వరి, కె.పార్వతి, ప్రభావతి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి చెకుముకి పోటీల్లో
శ్రీ ప్రకాష్ విద్యార్థుల సత్తా

విద్యార్థులను అభినందిస్తున్న నరసింహారావు

ప్రజాశక్తి-నక్కపల్లి : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి చెకుముకి పోటీల్లో పాయకరావుపేట శ్రీ ప్రకాష్ విద్యార్థులు ద్వితీయస్థానంలో నిలిచి సత్తా చాటారని విద్యాసంస్థల సీనియర్ ప్రిన్సిపల్ ఎంవిఎస్ఎస్.మూర్తి తెలిపారు. ఈ నెల 9,10 తేదీల్లో విశాఖపట్నం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు ఎస్.కిరణ్ (8వ తరగతి), ఎం.సాత్విక్ (9వ తరగతి), ఒ.సాయిశ్రావణ్ జయదీప్ (10వ తరగతి) విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానాన్ని సాధించారని వెల్లడించారు. ఈ పోటీల్లో తమ విద్యార్థులు పాఠశాల, మండల, జిల్లాస్థాయిలలో గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. 52బృందాలు పాల్గొన్న రాష్ట్రస్థాయి పోటీలలో తమ విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యాసంస్థల అధినేత సిహెచ్.వి.కె. నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయప్రకాష్, ఉపాధ్యాయులు అభినందించారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి- నక్కపల్లి : మండలంలోని చినదొడ్డుగల్లు శాఖా గ్రంథాలయంలో ఈనెల 14 నుండి 20 వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు లైబ్రేరియన్ జనార్ధనరావు సోమవారం స్థానిక పాఠశాలలకు వెళ్లి ఉపాధ్యాయులకు వారోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్, ఆటలు,పాటలు పోటీలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. విద్యార్థులంతా గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. విజేతలకు ముగింపు రోజున బహుమతులు

నామినేటెడ్ పదవుల్లో రెల్లి కులానికి అన్యాయం

మాట్లాడుతున్న పాపారావు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : కూటమి ప్రభుత్వం నియమించిన నామినేటెడ్ పదవుల్లో రెల్లి కులానికి తీవ్ర అన్యాయం జరిగిందని రెల్లిహక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎర్రంశెట్టి పాపారావు అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ రెల్లి కార్పొరేషన్ ఏర్పాటు, ఛైర్మన్ నియామకంపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాటను నిలబెట్టు కోవాలన్నారు. అన్ని రంగాలలో వెనుకబడిన రెల్లి కులానికి సముచిత స్థానం కల్పిస్తామన్నారని పవన్ కళ్యాణ్ హామీ ఇవ్వడంతో నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పిస్తారని ఆశించామన్నారు.రెల్లి కులస్తులను గుర్తించి, వారికి కార్పొరేషన్ ఏర్పాటు, ఛైర్మన్ నియామకాలు చేపడతామని పవన్‌కల్యాణ్ ఇచ్చిన హామీతో తామంతా జనసేన వెంట నడిచామన్నారు అయితే గడచిన ఎన్నికల్లో ఎమ్మెల్యే సీటుగానీ, ఎమ్మెల్సీ, ప్రస్తుత నామినేటెడ్ పదవుల్లో కనీస గుర్తింపు లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రెల్లి

ఆయుష్‌పై ఆశా కార్యకర్తలకు శిక్షణ

రావికమతంలో శిక్షణలో పాల్గొన్న ఆశా కార్యకర్తలు

ప్రజాశక్తి- గొలుగొండ : గొలుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఆశ కార్యకర్తలకు ఆయుష్‌పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఆయుర్వేద డాక్టర్ ఎన్ఎల్.సౌజన్య ఆయుష్ వైద్యం ద్వారా సాధారణ వ్యాధులు, హెచ్‌టిఎన్, డయాబెటిస్ వంటి జీవనశైలి రుగ్మతల నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

రావికమతం : ప్రజలకు అందుబాటులో ఉండి, వారికి సైవలు అందించాలని ఆశాకార్యకర్తలకు వైద్యాధికారి డాక్టర్ శ్రీదేవి సూచించారు. సోమవారం జాతీయ ఆయుష్ మిషన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక పిహెచ్‌సిలో మండలంలోని ఆశా కార్యకర్తలకు ఒక్కరోజు శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ ఆశాకార్యకర్తలందరూ గ్రామాలలో ప్రజలు సీజనల్‌గా వచ్చే వ్యాధులపై ముందస్తుగా సూచనలు చేశారు. ఎవరికైనా అనారోగ్యం వస్తే స్థానిక ఎఎన్ఎంకు, తద్వారా పిహెచ్‌సికి తీసుకెళ్లి సత్వరమే వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. గర్భిణులు, బాలింతల వైద్యంపై దృష్టి సారించాలన్నారు. మధుమేహం, ఇతర దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్ , సిహెచ్ఒ శ్యామసుందరు, హెచ్ఎస్ సత్యనారాయణ పాల్గొన్నారు.

ముగిసిన వండర్ కిడ్స్ స్టడీ హబ్

స్టడీ హబ్‌లో పాల్గొన్న హెడ్‌లు, అధ్యాపకులు

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : నగరంలోని మద్దిలపాలెం కృష్ణా కాలేజ్ రోడ్ స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్‌లో నిర్వహించిన స్టడీ హబ్ సోమవారం విజయవంతంగా ముగిసింది. తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుండి 9 మంది స్కూల్ హెడ్‌లు, 80 మంది ఉపాధ్యాయులు హాజరై, స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ పాఠశాలలో పుస్తకాలు లేకుండా పిల్లలకు బోధిస్తున్న అత్యాధునిక బోధనా పద్ధతులు, వినూత్న విధానాలు, ఉత్తమ అభ్యాసాలను స్వయంగా వీక్షించారు. కేజీ స్థాయి పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం 21వ శతాబ్దపు నైపుణ్యాలను పెంపొందించడానికి పాఠశాలలో అవలంబిస్తున్న ఎడ్యూ ఈజీ కాన్సెప్ట్‌ను అభినందించారు. పాఠశాల విద్యార్థుల నైపుణ్యాలను, పనితీరును నిశితంగా పరిశీలించడానికి ప్రీ కేజీ నుండి 7వ తరగతి వరకు ప్రతి తరగతికి వెళ్లి వారితో ఇంటరాక్ట్ అయ్యారు. ఇందులో విద్యార్థుల మేధో ప్రదర్శన, సమాధానమిచ్చిన తీరు చూసి ఆహూతులందరూ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక అంశాలు, కమ్యూనికేషన్ స్కిల్స్‌లో ప్రాథమిక పరిజ్ఞానాన్ని పొందిన ప్రీకేజీ పిల్లలు 500 ప్రశ్నలకు సమాధానాలు చెప్పి అందరినీ ఆకట్టుకున్నారు. గణిత గణనలు, ఇంగ్లీష్, జనరల్ సైన్స్‌లో వండర్ కిడ్స్ మంచి ప్రతిభ కనబరిచారు. అనంతరం స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ డైరెక్టర్ మళ్ల రాము నాయుడు, ప్రిన్సిపాల్ వాణిశ్రీ వారి కుమార్తె మళ్ల శర్వాణి తరగతి గదిలో విద్యార్థులతో సులువుగా, వినూత్నంగా ఎలా వ్యవహరించాలో శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.మధుసూదన్, ప్రధాన కార్యదర్శి రమేష్ రావ్, కమిటి సలహాదారు గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.